దేవుని కుటుంబంలో నీవు స్థానము పొందుకొనుట

పాఠము : 41

ఒక చిన్నబిడ్డ జన్మించినపుడు, అప్పుడే జన్మించిన బిడ్డగా, తల్లిచేత పోషింపబడి, సంరక్షించబడుచూ ప్రత్యేకముగా ఆదరించబడుతుంది. అయితే తగిన సమయము వచ్చినపుడు, ఆ బిడ్డ భోజనపు బల్ల దగ్గర ఇతరులతో భోజనము చేస్తూ, స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనుచూ, బాధ్యతలు అంగీకరిస్తూ బాధ్యతలు నిర్వర్తిస్తూ, ఆ కుటుంబంలో తన స్థానాన్ని పొందుకుంటుంది.

నీవు కూడా ఒక క్రైస్తవుడిగా, దేవుని ఇంటిలో నీవు నీ స్థానాన్ని పొందుకోవలసిన అవసరం ఉన్నది. నీవు నీ పాపముల విషయంలో మారు మనస్సు పొందుటవలన, క్రీస్తు యేసుతో బాప్తిస్మము నందు సమాధి చేయబడుట ద్వారా నీవు నీ జీవితాన్ని క్రీస్తు యేసుకి అర్పించియున్నావు. ఆ సమయంలో, నీవు యేసు యొక్క అనుచరులతో నీవు ఒక నూతన సంబంధంలోకి అడుగుపెట్టియున్నావు. అప్పుడు నీవు సంఘములో భాగమై యున్నావు.

క్రైస్తవ జీవితము అనేది ఒంటరి పోరాటము కాదు. అయితే అది క్రీస్తు నందున్న సహోదరుల సహవాసంతో కలిసి జీవించవలసి యున్నది. ఇదే నీ కొరకైన దేవుని ప్రణాళిక.

సంఘము ఒక ప్రత్యేక సమూహము :

ఈ సమూహము చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే ఇది చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి పిలవబడిన వారి సమూహము. (1 పేతురు 2:9) వారు దేవుని కుమారుడైన, క్రీస్తు యేసు రక్తము ద్వారా రక్షింపబడిన సమూహము. సంఘము దేవునిచేత, దేవుని కొరకు ప్రత్యేకింపబడిన వారి సమూహము.

సంఘము పిలువబడుట :

దేవుని చేత పిలువబడుట రోమా 8 : 28-30

చీకటిలో నుండి పిలువబడుట 1 పేతురు 2 : 9 కొలస్సీ 1:

సువార్త ద్వారా పిలువబడుట 2 థెస్సలోనే 2 : 14

క్రీస్తు నందు సహవాసములోనికి పిలువబడుట 1 కొరింథి 1 : 9

పరిశుద్ధులుగా నుండుటకు పిలువబడుట 1 థెస్సలో 4 : 7

రాజ్యమునకు పిలువబడుట 1 థెస్స 2 : 12, గలతే 1 : 5: 13, కొలస్సీ 3 : 15, హెబ్రీయులకు 9 :15 1 పేతురు 5 : 10

గమనిక : క్రొత్త నిబంధన గ్రంథములో సంఘము అను పదము ఒక నిర్దిష్ట స్థలములో కూడుకొను క్రైస్తవులని (రోమా 16:16, 1 కొరింథి 1:2, ఎఫెసీ 1:1, ఫిలిప్పీ 1:1) లేదా సార్వత్రిక క్రీస్తు శరీరము (ప్రపంచములో క్రీస్తునందు రక్షింపబడినవారు) ని ఉద్దేశించి వాడినది. మత్తయి 16:18

ఎవరో ఒకసారి ఇలా చెప్పారు :

"నేను ఒక క్రైస్తవుడను. కానీ నేను ఏ సంఘములో సభ్యుడను కాను. ఎందుచేతనంటే బైబిలు నందు అట్టి ఆజ్ఞను నేను కనుగొనలేదు."

ఈ వ్యక్తి బైబిలు గ్రంథమును చదువలేదు. ఒక వేళ చదివినట్టయితే స్థానిక సంఘము గొప్పగా క్రొత్త నిబంధనలో నొక్కి చెప్పబడినది అని గ్రహించేవాడు.

"కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట. మానక ......... హెబ్రి 10:25

స్థానిక సంఘము సువార్త ప్రచురించు సువార్తికులను ఎంచుకొని వారిని ప్రోత్సహించును; బైబిలు పాఠశాలలను నిర్వహించును, అవసరతలలో ఉన్న వారికి సహకరించును, ప్రార్థన కూటములను ప్రోత్సహించును, ఆరాధన, సువార్త పని మరియు ఆత్మీయ కార్యక్రమములను నిర్వహించును.

భూమి మీద దేవుని పనిని సంపూర్తి చేయు ఒక సాధనముగా స్థానిక సంఘము పనిచేయును. ప్రభువు యొక్క సంఘము ఇప్పుడు, ఎప్పుడు భవిష్యత్‌ను కలిగి ఉంటుంది. ఎందుకంటే దేవుని పని ఎప్పుడూ జరగవలసినదై ఉండవలసినదై ఉన్నది. అయితే స్థానిక సంఘములో ఇంత గొప్ప దేవుని పనిలో నీవు చురుకైన పనిని చేపట్టవలసినవాడవై ఉన్నావు.

సంఘమును ఉద్దేశించి బైబిలునందు వాడబడిన పదాలు :

బైబిలు గ్రంథమునందు సంఘమునకు నిర్ధిష్టముగా ఇవ్వబడిన నామము లేదు. అయితే సంబంధంలోగాని పనిలోగాని ఈ సంఘముగా ఉండుటకు పిలువబడినవారి సమూహమును ఒక ప్రత్యేకమైన కోణంలో ఉదహరించుటకు కొన్ని నిర్వచనాలు ఇవ్వబడినాయి.

దేవుని ఇల్లు (కుటుంబము) :

1 తిమోతి 3:15, ఎఫెసీ 1:3, గలతే 3:26, 2 దేవుడు మనకు తండ్రి, యేసు మన జ్యేష్ట సహోదరుడు, మనమందరము సహెూదరులము. మనము ఎల్లప్పుడు ఆయనతో ఉండుటకు సంఘము ఒక కుటుంబమై యున్నది. మనము ఆయనకుమారుడైన క్రీస్తు ద్వారా ఆయనతో మరియు ఒకనికొకరము దేవుని పిల్లలుగా సహవాసము కలిగి ఉన్నాము. మానవ కుటుంబంలో మనము ఏ విధంగా అయితే ప్రేమ, దయ, సహాయం, అధికారము పొందుతామో దేవుని కుటుంబంలో కూడా అలాగే పొంద బద్ధులమైయున్నాము. మరింత గంభీరమైన విధానంలో బైబిలు గ్రంథము మనలను ఈ విధముగా ఆదరించుచున్నది.

"మీలో ఎవనికైనా శ్రమ సంభవించెనా ? అతడు ప్రార్థన చేయవలెను. ఎవనికైననూ సంతోషము కలిగెనా ? అతడు కీర్తనలు పాడవలెను. "యాకోబు 5:13

విశ్వాసము మరియు భక్తిగల సహోదరుడుగా కొనసాగుచూ సంఘములో ఉన్న ఇతర సహోదరులకు ప్రేమతో సహకరించు.

దేవుని రాజ్యము (లేదా క్రీస్తు రాజ్యము) :

ప్రక 1:5, మత్తయి 16:18-19, కొలస్సీ 1:13

దేవుని రాజ్యము, దేవుడు ఆయన కుమారుడైన క్రీస్తు సర్వాధికారము ఇచ్చి, రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా నియమించియున్నాడు. ఆ రాజ్యమే క్రీస్తు రాజ్యము (మత్తయి 28:18 & ప్రకటన 19:16) దేవుడు సర్వప్రపంచానికి రాజు అయ్యి ఏలినట్టుగా ఆయన కుమారుడై క్రీస్తు ఇప్పుడు సర్వసృష్టిని ఏలుచున్నాడు. ఆయన పాలనకు ప్రాముఖ్యమైన మరియు ముఖ్య ఉద్దేశము సంఘమే. ప్రభువు సంఘము అనగా రాజైన యేసునకు తమ్ము తాము అప్పగించుకొని ఆయనకు ఈ లోకములో సేవ చేయువారి సమూహమై ఉన్నది.

దేవుని మందిరము : 1 పేతురు 2:5, 1 కొరింథి 3:16, 17 మనము దేవుని పరిశుద్ధ మందిరము, నివాసము. మరియు ఆత్మీయ గృహమునై యున్నాము. కాబట్టి మనము ఖచ్చితంగా మనయొక్క వ్యక్తిగత పరిశుద్ధతను, ఆయన పరిశుద్ధ సన్నిధికై యోగ్యతను కాపాడుకొన బద్ధులమైయున్నాము. దేవుడు సంఘములో నివసిస్తాడు. (భవనంలో కాదు ఆయన ప్రజలైన వారిలో) దేవుడు సముఖములో మనము నివసిస్తాము. ఆయన సముఖములో మనము ప్రార్థిస్తాము, పాడతాము, స్తుతించి, ఆరాధించి సేవిస్తాము. ఆయన ఆలయమైన, సంఘమును గౌరవించి, శ్రద్ధ కలిగి ఆత్మ సంబంధమై ఆరాధనలో పాలు పంపులు కలిగి ఉండుము.

దేవుని మంద :

అపోస్తు బల కార్యములు 20:28. ఏకైక కాపరి మరియు మంచి కాపరియైన యేసును మనము అనుసరింతుము. ఏర్పరచబడిన వంశము, పరిశుద్ధ జనము, రాజులైన యాజన సమూహము, దేవుని సొత్తయిన ప్రజలు : (1 పేతురు 2:9)

మనము మన సృష్టికర్తను ఆరాధించి, ఘనపరచి మరియు స్తుతించుటకై ఉన్నాము.

క్రీస్తు సంఘము : (లేదా దేవుని సంఘము)

మత్తయి 16:18, అపో॥ కార్యములు 20:28, రోమీయులకు 16:16, 1 కొరింథీ 1:2, 10:32, 11:22, 15:9, 2 కొరింథి 1:1, గలతీ 1:13, 1 తిమోతి 3:5, 15. మనము క్రీస్తు మరియు దేవుని స్వాస్థమునై యున్నాము. మనకు మనము చెందకుండ మరియు ఇతరులకు చెందకుండా కేవలము ఆయనకు మాత్రమే చెందిన వారమై యున్నాము.

క్రీస్తు వధువు (భార్య) :

ఎఫెసీ 5:23-32. ఈ పదము వాడుకలోగల అర్ధమేమంటే ప్రేమించుటకు, సేవించుటకు ఎవని మనలను మనము అర్పించుకుని యున్నామో ఆయన పట్ల చూపే నమ్మకత్వము, భక్తి.

సంఘము :

మనము లోకములో నుండి, ఆ సత్యమార్గములోను, పిలువబడిన వారమై, దేవుని ప్రజలమునై యున్నాము. మనము ప్రత్యేక పరచబడినవారమై లోకములో ప్రత్యేకముగా జీవింపవలసినవారమై ఉన్నాము. మనము పరిశుద్ధముగా జీవింపవలసిన వారమై ఉన్నాము. మనము పరిశుద్ధ జీవితములు జీవించాలి.

క్రీస్తు శరీరము :

ఎఫెసీ 5:23, కొలస్సీ 1:18, 1 కొరింథీ 12:12-27 & రోమీయులకు 12:4,5. సంఘము అనునది లోకములో దేవుని పనిని కొనసాగించుటకు గొప్ప సాధనయున్నది. మనము ఆయన చేతులు, నోరు, కళ్ళు, పాదములు, గుండె అయి ఉన్నాము. సంఘము ఒక జీవవ్యవస్థ మరియు శరీరములో ఉన్న ప్రతీ అవయవము ఒక దానికొకటి అతుకబడినదై, ఒక దానిమీద ఒకటి ఆధారపడి ఉన్నాయి. మన అరచేయి ఏ విధంగా చేయి అవసరతను కలిగి ఉన్నదో ప్రభువుయొక్క శరీరములో కూడా ఒకనికొకరు అవసరమైనవారై ఉన్నారు. కాబట్టి శరీరములో అంగముగా నీవు నే పనిని వెతకాలి. ప్రభువు యొక్క శరీరమైన సంఘము కొరకు నీకు ఇవ్వబడిన మంచి తలాంతలను ఉపయోగించు.

సభ్యుల యొక్క బాధ్యతలు :

ప్రభువు యొక్క శరీరములో సభ్యులు మనలను మనం గుర్తించుకొనుట ద్వారా ఒంటరిగా కాని స్వార్థముగా గాని ఉండలేము. మనము మనకంటే గొప్పదైన విషయంలో భాగమై ఉన్నాము. దీనికంటే మన జీవితములో గొప్పదైన విషయం లేదు. ప్రపంచములో అతి ఉన్నతమైన వ్యక్తుల సమూహంలో నీవు భాగమై ఉన్నాము. క్రీస్తు యేసు సంఘములో సేవించుటకు, పనిచేయుటకు, పాల్గొనుటకు అవకాశం కలిగి ఉండుట. గొప్ప ఘనత అయి ఉన్నది.

సంఘము యొక్క ఉద్దేశము మరియు పని

పాఠము 42 :

ప్రభువు యొక్క సంఘము. ప్రభువుయొక్క సజీవ ఆత్మీయ శరీరమై యున్నది. మన యొక్క పని మనకు శిరస్సు అయి ఉన్న ప్రభువు నుండి వచ్చును. (ఎఫెసీ 1:21,22 ) సంఘము ఆయన శరీరము. మరియు ఆయన ఆ శరీరమునకు శిరస్సు అయి ఉన్నాడు. కాబట్టి సంఘము ఆయన చిత్తమును మాత్రమే చేపట్టి వలసి, చేయవలసి ఉన్నది. తండ్రి మూలముగా పుట్టినవారమై పరిశుద్ధ ఆత్మ కలిగిన ప్రజలుగా ప్రభువు యొక్క సంఘముగా ఉన్నాము. మనము ప్రభువు యొక్క సంఘమును, శాంతిని లోకములో స్థాపించువారమై ఉన్నాము. సంఘము ఆయన పనికి భూమి మీద కొనసాగించును. ఆయన పని ప్రత్యేకమైనది అయినప్పటికీ దానిని మనము మూడు రకాలుగా విభజించవచ్చును.

1) సువార్త పని :

మనము సువార్త ప్రకటించుచూ, సమస్త జనులను శిష్యులుగా చేయుచూ, లోకమునకు వెలుగు ఉప్పయి ఉండవలెను. ఎందుచేతనంటే ప్రధానులతోను అధికారులతోనూ, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాధులతోనూ ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోనూ పోరాడుచున్నాము. ప్రభువు యొక్క మహాశక్తినిచ్చి ఆయనయందు బలవంతులమై యున్నాము. ప్రభువైన యేసు భూమిమీద ఆయన పని నిమిత్తం ప్రశ్నించబడినప్పుడు. "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు లోకములోనికి వచ్చెను" అని చెప్పెను. ఆయన శరీరమైయున్న మనము కూడా ప్రస్తుతం అదే పనిని కొనసాగింప బద్ధులమై యున్నాము.

క్షేమాభివృద్ధి :

సంఘమును సజీవమైన రాళ్ళు లేదా ఇటుకలుగా పోల్చబడినది. అది విడిగా ఉన్న ఇటుకలకుప్ప లేదా దొంతి వంటిది కాదు. దేవుడు జీవముగల రాళ్ళతో కట్టడమును కోరుకుంటున్నాడు. కట్టడంలో ఇటుకలు సరిగా వాటి స్థానంలో పేర్చబడకపోతే గచ్చు చేయబడకపోతే అది భవనము కాదు. సువార్త ప్రకటన జీవముగల రాళ్ళను పోగుచేస్తే దేవుడు వాటిని సరైన కట్టడతో మందిరముగా మలచాలని కోరుకుంటున్నాడు. (ఎఫెసీ 2:19-22, 4:6, 1 పేతురు 2:5) జరుగవలసిన ఈ పనిలో, ఒకవేళ క్రొత్త ఇటుకలను దొంతి లేదా కుప్పలోకి విసరడం వలన గాని వంకరగాగాని, గచ్చుతో బిగించడం వలన అవి తొందరగా పడిపోయి విరగగొట్టబడే అవకాశం ఉంటుంది. అయితే మనము ప్రతీరాయి దేవుడు వాటికి ఇచ్చినస్థానంలో గచ్చుతో బిగింపబడేలా చేయడమే క్షేమాభివృద్ధి.

మరికొంతమందికి సంఘము అనునది ఇతరులను పరిశీలన చేయుటకు ఉపయోగపడు స్థలమైయున్నది. అక్కడ ప్రధానమైన వ్యక్తి యాజకుడు. ఆయనమీద అందరి దృష్టి ఉంటుంది. ఎవరికైనా సహా అవసరమైతే వారు ఎవరిని పిలుస్తారు ? అక్కడ ఉన్న నాయకుడినే గదా పిలుస్తారు. ఎవరికైనా సమస్యలేదా ఏదైనా సందేహం ఉంటే నివృత్తి చేసుకోవడానికి ??? సువార్తికుడనే పిలుస్తారు. అయితే ఆదిమ  సంఘంలో ఇలా ఉండేదికాదు. సంఘము అనగా ఒక సంస్థలేదా కేంద్రము కాదు

కేవలం ఒక కుటుంబం మాత్రమే. గృహములో వారు కలుసుకుంటారు. అయితే హింస కారణంగా వారు రహస్య స్థలములలో కూడుకునేవారు. దీనికి మనకు థెస్సలోనికలోఉన్న సంఘము ఒక ఉదాహరణ. పౌలు అక్కడకు వెళ్ళి సంఘమును స్థాపించాడు కానీ అక్కడ చాలా కొద్ది రోజులు మాత్రమే. (ఆయన పట్టణం త్రోసి వేయబడకముందు) ఉన్నాడు. ఇది నూతనంగా ప్రారంభించబడినదై అనేక శ్రమలు హింసలు పొంది పాపము మరియు బోధ విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొన్నది. అనేకమంది సువార్తికులు అక్కడకు వెళ్ళి ఏ విధంగా గడిపారు ? 1 థెస్స 5:11-14 చదవండి. అక్కడ ఏ విషయం కూడా సువార్తికులు, సంఘ పెద్దలు మీద ఆధారపడి లేదు. వారు తమ్మును తాము దేవుని ఆలయముగా గుర్తించుట మరియు క్రైస్తవులుగా ఒకరినొకరు జోక్యం చేసుకొనుటలో వారి యొక్క గుర్తింపును చూడగలము. మనము ఒకరినొకరము క్షేమాభివృద్ధికై కృషిచేస్తూ ఒకరినొకరు ప్రోత్సహించుకొనుచు జోక్యము కలిగి ఉండవలెను.

అయితే కొంతమంది వారి వ్యక్తిగత జీవితాలను వారు కాపాడుకోవాలనుకుంటారు. "నాకు యిష్టము వచ్చినట్టుగా చేయడానికి, నేను స్వతంత్రంగా ఉండాలనుకుంటున్నాను". అయితే నీవు మంచి క్రైస్తవుడిగా కొనసాగాలి అనుకొన్నప్పుడు, ఖచ్చితముగా నీవు నీ బలహీనతలను తెలుసుకుని మరింత ఆత్మీయంగా ఎదగడానికి ఇతరులను నీ వ్యక్తిగత జీవితంలోనికి ఆహ్వానించాలి.

ఈ విధంగా నీవు బాగా ఎదగగలవు.

ఇవి అప్పుడు క్షేమాభివృద్ధి యొక్క ఉద్దేశాలు : 2 పేతురు 1;5-11 :

ప్రతీ సభ్యుడు చురుకైన, ఫలమంతమైన, స్థిరమైన ప్రవర్తనకలిగి రక్షింపబడతాడు.

ఎఫెసీయులకు 4:16 : ప్రతీ సభ్యుడు దేవుడు వాని వానికి నియమించిన స్థానంలో ఉంటూ, ఇతరులతో జత కలిగినవాడై, పనిచేయుచూ, ప్రోత్సహించుకొనుచూ, ఎదుగుచూ ప్రేమలో క్షేమాభివృద్ధి పొందుతాడు.

కొలస్సీ 1:28 : ప్రతీ ఒక్కరూ సంపూర్ణులుగా క్రీస్తునందు ప్రత్యక్ష పరచబడవలెను.

కొన్న అవకాశాలు యొక్క ఉదాహరణలు వ్రాసుకోండి :

ఇవి దేవుడు, మనము ఒకరినొకరు క్షేమాభివృద్ధి పొందుటకై అనుగ్రహించినవి. ఈ వచనాలు చదివి ఇవ్వబడిన ఖాళీలలో క్రైస్తవుని యొక్క అన్యోన్యమైన బాధ్యతలను వ్రాయండి.

యోహాను 13:34-35 :........................

రోమా 14:19, 15:14

1 కొరింథీ 12:25

ఎఫెసీ 4:2చ 5:21

గలతీ 6:2

కొలస్సీ 3:12-14

1 థెస్సలోనేక 4:18చ 5:11-14

హెబ్రీ 3:12చ 10:24, 25

యాకోబు 5:16

1 పేతురు 4:9

ప్రభువు యొక్క ఆజ్ఞలను ధ్యానించి, ప్రభువుయొక్క శరీరములో, సంఘములో యేసు అనుచరుడిగా నీ బాధ్యతను జ్ఞాపకం చేసుకో, ఇది కేవలం నాయకత్వం సంపాదించుకొనుట కొరకు చేసే పని ఏ మాత్రం కాదు. అయినప్పటికీ ప్రతీ సభ్యుడు దీనిని పంచుకొనవలసిన వాడై యున్నాడు. ప్రేమించుట, బోధించుట, యోచన చేయుట, శ్రద్ధకలిగి యుండుట, సహకరించుట, భారములు మోయుట, శాంతిని ఐక్యతను కాపాడుట, ఆదరించుట, బుద్ధి చెప్పుట, హెచ్చరించుట, ప్రతిఘటించుట, ప్రోత్సహించుట, ప్రేరణ చేయుట ఒప్పుకొనుట, ప్రార్థించుట, తీసుకొనుట వంటి పనులు ఒకరికొకరు చేయుటకొరకు యేసు మనలను పిలిచెను.

సేవ :

ప్రభువును సేవించుటకు మనకు ఉన్న ఏకైక మార్గము ఇతరులను సేవించుట. ఈ సేవ అనునది పోటీతో కూడినది

కాదు గాని కేవలము సహకారయుక్తమైనది. మనము అందరం కలసి పనిచేయుటలో మన తలాంతులను ఉపయోగింప బద్ధులమై యున్నాము. (1 కొరింథీ 12:12-27) యేసు పరిచారము చేయించుకొనుటకు రాలేదు కాని పరిచర్య చేయుటకు వచ్చెను. కాబట్టి ఆయన సంఘముకూడా అదే దృష్టి కలిగి ఉండవలెను. సంఘము అన్యాయము పొందినవారిని రక్షించుటకు, అవసరతలో ఉన్న వారికి సహకరించుటయు మరియు సత్క్రియలు చేయవలసినదై యున్నది. (ఎఫెసీ 2:10)

నీవు ఇతరులకు సహాయం చేయాలన్నా, ఇతర సహోదరుల చేత సహాయం పొందాలనుకున్నా, ఈ సహాయం కొన్ని సార్లు ఆత్మసంబంధమైనది. (ప్రోత్సాహం, క్షేమాభివృద్ధికై) కొన్ని సార్లు భౌతిక సంబంధమైనది. ఇచ్చుట మరియు పుచ్చుకొనుట అను అన్యోన్య సహకారాలు మనలను క్రైస్తవ కుటుంబంలో ఐక్యపరచు. ప్రేమ, స్నేహం వంటి వాటిని అభివృద్ధి చేస్తుంది.

క్రింది వచనాలను చదవండి :-

గలతి 6:10

అపో॥కా 6:1-6

అపో॥కా 11:27-30

రోమియు 15:25-27

అపో॥కా 11:19-26

అపో॥కా 13:1-12

అపో॥కా 6:1-7

ఎఫెసీ 4:1-16

కొలస్సీ 3:1-17

సంఘము ఆరాధన మరియు క్షేమాభివృద్ధికై కూడుకొనుట

పాఠము 43 :-

కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి ఎక్కువగా ఆలాగు చేయుచు ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు. పురికొల్పవలెనని ఆలోచింతుము.'' హెబ్రి 10:24-25

మనము ఎప్పుడూ చూసే బహు విచారకరమైన ఒక విషయం ఏమిటంటే సంఘమంతా ఆరాధన మరియు క్షేమాభివృద్ధికై కూడుకొనునప్పుడు పురికొల్పుకొనుటకు అవకాశాలు ఒక క్రైస్తవుడు, ఎదురుచూడకపోవడం మరి కొంతమంది కనీసం క్రైస్తవుని బాధ్యతగా కూడా కొన్ని విషయాలు పట్టించుకొనకపోవడం. ఒక వాస్తవమైన విషయం ఏమంటే, ఈ ప్రేమను మనం చాలా కలిగి ఉండవలెను. ఎందుకంటే అనేకులు ఈ స్వాతంత్ర్యమును కాపాడుటకై వారి జీవితాలను త్యాగం చేసియున్నారు. అందుకే దేవుడు ఈ విషయమై మనకు ఆజ్ఞాపించాడు.

సంఘము ఆరాధనకై కూడుకొనుట :

మనము స్పష్టముగా అర్థం చేసుకోవలసిన ఒక విషయం ఏమంటే, ఒక క్రైస్తవుడు దేవుని ఆరాధించుటకు నిర్దిష్టమయము, ప్రదేశము లేదు. యేసు ఈ విషయమై మనకు స్పష్టతను తెలియచేశాడు. యోహాను 4:19-26. మనము ఆత్మతో ఎక్కడైనా ఏ సమయంలో అయినా ఆరాధించాలి. ఆరాధన మనలో భయము, గౌరవముతో కూడిన ప్రవర్తనను వ్యక్తపరుస్తుంది. అయితే ఇది ఒక క్రైస్తవుడు సంఘములో కూడుకొన్నప్పుడైనా, లేదా వ్యక్తిగతంగానైనా వ్యక్తపరచబడుతుంది.

సామూహికంగా ఆరాధన అంటే కొంతమంది వ్యక్తులు ఒకే సమయంలో ఒకే చోట దేవుని ఆరాధించుటకై కూడుకొనుట. వాస్తవముగా ఆరాధన ఎవరికి వారికే ఆత్మతో, హృదయములో జరుగుతుంది. ఈ విధంగా ఆరాధన జరిగే ప్రదేశంలో ఒకడు ఆరాధన చేయకుండా ఉండవచ్చు.(ఒకవేళ) లేదా ఒక వేళ ఒకడు మాత్రమే ఆరాధన చేయుచుండకపోవచ్చు.ఆత్మతో సత్యముతో ఆరాధన చేయుచుండగా, కేవలం పాడుట, ఇచ్చుట, ప్రభురాత్రి భోజనంలో పాల్గొనుట, ప్రార్థించుట వంటివి చేయుట ఆరాధన కానేకాదు. అయితే ఇవన్నీ కేవలం హృదయంలో నుండి దేవునిపట్ల గౌరవమును సూచించుటకై చేయు కృత్యములు ఆయి ఉన్నవి. సాధారణంగా సంఘ కూడికలలో దేవుని వాక్యము చదవడం, బోధించడం జరుగుతుంది. అయితే లేఖనాలు చదువుతున్నప్పుడు, లేదా బోధింపబడుచున్నప్పుడు. దేవుడు వాక్యము ద్వారా మనతో మాట్లాడుచున్నాడు. అని వినవలెను. లేదా

బోధించువాడు దేవుని మాటలు బోధించుచున్నాడని వినవలెను. దీని అర్థము ఏమిటి ? దేవుడు నాకు చెప్పవలసినది ఏమిటి ? దేవుడు ఏమి చేయాలని లేదా ఏమి తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నాడు. అయితే దీనిని నేను ఏ విధంగా ఇతరులతో పంచుకోగలను ? అని తెలుసుకొనుటకై వ్యక్తిగత చురుకుదనంతో వినుట అను పాత్రను కలిగి ఉండవలెను.

నీవు ఆరాధించే వ్యక్తివా ? లేదా వీక్షించే వ్యక్తివా ?

మనము వీక్షించు జాతిగా అవుచున్నాము. టి.వి. (దూరదర్శిని) అనునది ప్రపంచమును తల్లక్రిందులు చేసినది. పాల్గొనువారు వీక్షకులై యున్నారు. పనులు చేయువారు కేవలం కూర్చునికాలము గడుపువారై యున్నారు. మనమంతా సృజనాత్మకమైన, శ్రద్ధగల కోరికలు కలిగిన వారమై యున్నాము. వీక్షించేవారమగుట వలన కేవలం కొంచెమే కోరుచున్నాము. టి.వి. ప్రసారాలు వీక్షించడానికి అలవాటుపడ్డ మనకు ప్రత్యక్ష ఆటల సంఘటనలు, దృశ్యాలు, చిత్రాలు- వీక్షించడం, వీక్షకుని యొక్క హృదయం మీద లేదా మేధస్సు మీద అలాగే సంఘంలోనూ ఎంతో ప్రభావం చూపుతుంది. ఇలాంటి ప్రభావితం అయిన వ్యక్తి సంఘంలో అనేక సమస్యలకు సృష్టించడానికి కారణం అవుతాడు ఎందుకంటే క్రైస్తవుల అనుభ జీవితం, వీక్షించడం కాదు.

ఇక సంఘముగా కూడుకొనుట విషయంలోకి వస్తే, ఒక వీక్షకుడిని పాల్గొనువాడుగా మార్చుటకు చాలా కష్టతరమైన విషయం. కొంతమంది టి.విలో ఆట ప్రసారాలు చూస్తూ లేచి తొందరగా పరిగెడుచూ ఆరాధించుటకు సంఘముతోకూడుకుంటారు. మరికొంతమంది వీక్షించడానికి అలవాటుపడినవారు. ఆరాధన ప్రారంభించపడ్డ గంట లేదా రెండు గంటలతర్వాత వీక్షించి వచ్చి మిగతావారితో పాటు సమానమైన అనుభూతిని పొందుతున్నట్లుగా ఉంటారు. కానీ దీని గురించి ఆలోచించండి. టి.వి.లో ప్రకటనలు చేయువారు. 30 సెకన్లకై 1,000,000 ఖర్చు చేస్తారు. ఆ కార్యక్రమం అంతా వెలుతురుతో, శబ్దములో కొత్త కుతర్కముతో మిరిమిట్లు గొలుపుతుంది. టి.వి.లో దృశ్యకరమైన ఆకర్షణ ప్రతీ 5 సెకన్ల నుండి 10 సెకన్లకు మారుతూ ఉంటుంది. అప్పుడు నీవు సంఘముగా కూడుటకు వస్తారు. అలా వచ్చినప్పుడు విసుగు కలుగుట (బోరింగ్) అనే పదంనే మనసు అనే తెరమీద తళు క్కుమని మెరవడం లేదని నీవు నిజాయితీగా చెప్పగలవా ?

అయితే పోటీ పడటానికి సంఘం యొక్క అసమర్థతలో సమస్యలేదు. సంఘము పోటీపడాలి అను భావము వ్యతిరేక తలంపుగా తీసుకోవడములో సమస్య ఉన్నది. ఇష్టపడిన, ఇష్టపడకపోయిన చాలామంది క్రైస్తవులు క్రైస్తవాన్ని వీక్షించే ఆటల పోటీలతో పోల్చడం సరైనది కాదు.

ఆరాధన అయినా ఆట అయినా, ఆశక్తికరంగా లేదా ప్రేరణగా లేనట్లయితే, "ఇది నాకు క్షేమాభివృద్ధి కలుగచేయదు" అయితే వారు, సమయము వృధా అయినది అని, సమయము విసుగు పుట్టించినది అని. బాధపడుతూ ఉంటారు. అలా అనుకుని టి.వి.లో వచ్చే ప్రసారాన్ని మార్చి వేయడం సులువే. కొంతమంది దీనిని పరిగణనలోకి తీసుకోరు. ఎందుకంటే "నేను వీక్షకుడను లేదా పరిశీలించేవాడిని, నేను పాటలు పాడను. నేను నా బైబిలు తెచ్చుకోను. ఎక్కువ సమయం చదవన. వాదించను. పుస్తకంలో వ్రాసుకోను. శ్రద్ధగా వినను, నేను పరిశీలించే వాడిని, పరిశీలిస్తూ వినేవాడిని. ఇక్కడ కార్యక్రమాలు ఇదివరకే బాగా ఉ ండేది. ఇలా ఆలోచించేవాడు కేవలం ఎలాంటి ఆలోచన యితరుల గురించి ఇతరుల అవసరాల గురించి పట్టించుకోకుండా కేవలం వారి అవసరాలు గురించి మాత్రమే ఆలోచిస్తారు.

సంఘము క్షేమాభివృద్ధికై కూడుకొనుట :

అత్యంత విశేషమైన, వివరమైన క్రొత్త నిబంధన సంఘము యొక్క కూడిక 1 కొరింథీ 14:26 వచనంలో చెప్పబడింది. "సమస్తము క్షేమాభివృద్ధి కలుగుటకై ఇలా జరుగనియ్యుడి"

అతి పరిశుద్ధ విశ్వాసమునందు ఒకరినొకరము కట్టబడునట్లు మనము చేయుటయే క్షేమాభివృద్ధి. అయితే మనము చేయవలసినది కేవలం మాటలద్వారా.

ప్రార్థన ద్వారా -1 తమోతి 2:1, అపో॥కా 4:23-3చ వాక్యాన్ని చదువుట ద్వారా -1 తిమోతి 4:13

గద్దించి, బుద్ధి చెప్పుమాటల ద్వారా -1 తిమోతి 4:13 , 5:20

మాట్లాడుట ద్వారా 1 కొరింథీ 14:3

ఆత్మ సంబంధమైన కీర్తనలు ద్వారా కొలస్సీ 3:16, ఎఫెసీ 5:19

సాధారణంగా మనము కూడుకొన్నప్పుడు ఆరాధిస్తాము. కాబట్టి చాలా మంది. సంఘము కూడుకొను ప్రతీసారి. ఆరాధన కార్యక్రమము అంటారు. అయితే మనము కూడుకొనుట ఒకనికొకరు బలపరచుకొనుటకు కాబట్టి క్షేమాభివృద్ధికైన కార్యక్రమముఅని పిలువవచ్చు.

దేవుడు క్రైస్తవులను ఆరాధనలో, క్షేమాభివృద్ధిలో ఎదుగుటకై ఒక ప్రత్యేక విశిష్ట కార్యక్రమాన్ని ఆయన ప్రణాళికలో ఉంచారు. అదియే "ప్రభురాత్రి భోజనము"

ప్రభురాత్రి భోజనము :

ప్రభురాత్రి భోజనము సంఘము కొరకై గొప్ప ప్రాధాన్యతగల భోజనము. ఇది ఒక గుర్తుతో కూడిన భోజనము. అయితే ఇది భౌతిక సంబంధమైన ఆకలిని తీర్చుకునేది కాదు. కాని శరీర సంబంధమైన వాటికంటే ఆత్మ సంబంధమైన వాటిని గుర్తుచేయుటకు నియమించబడినది. మూలకాలు, పనులు, పదాలు -అందులో జోక్యం చేయబడిన గుర్తులన్నీ అవి వేటిని సూచిస్తాయో వాటిని సూచిస్తాయి.

ప్రభురాత్రి భోజనము మర్మముతో కూడినది కాదు. అద్భుతముతో కూడినది కాదు. అది ఒక జ్ఞాపకము చేసుకొను కార్యక్రమము. "నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీనిని చేయుడని" ప్రభువు చెప్పెను. (లూకా 22:19) జ్ఞాపకార్థము యొక్క ఉద్దేశ్యమేమిటంటే మనకు మనుష్యులను, సంఘటనలను, సత్యాలను, సంబంధాలను చేసుకున్న ఒప్పందాలను మొ॥ వాటిని గుర్తుచేయుటయే.

రొట్టె : మన కొరకు త్యాగం చేయబడిన క్రీస్తు శరీరమును గుర్తు చేయును.

ద్రాక్షారసం : మన పాప క్షమాపణ కొరకై ప్రభువు చిందించిన రక్తమును జ్ఞాపకము చేయును.

ప్రభురాత్రి భోజనంలో ఉపయోగించిన మూలకాలు ప్రాముఖ్యం కాదుగాని, మన పనులు కూడా ముఖ్యమే. అయితే మనం ఆ రొట్టెతో ద్రాక్షారసంతో ఏమి చేస్తామో ఒక్కసారి ఆలోచన చేయండి. అయితే మనం వాటివైపు చూడము, వాటిని మనము మెచ్చుకోము. వాటిముందు మనము మోకరిల్లము. మనము ఆ రొట్టెను తిని ఆ ద్రాక్షారసం త్రాగేస్తాము. యేసు రొట్టెను తీసుకుని తన శిష్యులకు ఇచ్చి దీనిని తినుడని చెప్పెను. తర్వాత పాత్రలోనిది వారికిచ్చి దీనిలోనిది మీరు త్రాగుడని చెప్పెను. వాటిని చూస్తూ తినడం, త్రాగడం ప్రాధాన్యత ఏమిటి ? ఆ భోజనము మనతో క్రీస్తు మనలో వశించాలనే సందేశం మాట్లాడుతుంది. ప్రతీ వ్యక్తికి పాల్గొనుటకు ఇది ఒక వ్యక్తిగత అవకాశము. ప్రతీ ఒక్కరూ ఇది ప్రభువు కొరకేనని చెప్తారు.

"ప్రభువు నా హృదయంలోకి, జీవితంలోనికి వచ్చారని చెప్తారు"

క్రీస్తు ప్రభువు ఉండే చోట మనము ఉండటం గొప్పకాదుగాని, ఆయన మనలో ఉండాలి. ప్రభువు రాత్రి భోజనము కూడా క్రీస్తును మనలోకి ఆహ్వానించు ఒక గొప్ప కార్యక్రమమే. యేసు యోహాను సువార్త 6:51, 54-56 లో ఇలా చెప్పెను.

"నా శరీరము తిని నా రక్తము త్రాగువాడే నిత్యజీవము గలవాడు. అంత్యదినమున నేను వానిని లేపుదును. నా శరీరము నిజమైన ఆహారము తిని నా రక్తము త్రాగువాడు నా యందును నేను వాని యందును నిలిచి యుందుము. పరలోకము నుండి దిగి వచ్చిన జీవాహారమును నేనే."

క్రీస్తు యొక్క శరీరములో నీవు ఎవరవు ?

పాఠము 44 :

ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు మన మన్ని విషయములలో ఎదుగుదుము. ఆయన శిరస్సయి యున్నాడు. ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతీకలు వలన కలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లుశరీరమునకు అభివృద్ధి కలుగజేసికొను చున్నది."

"దేవుడు నానా విధమైన కృప విషయమై మంచి గృహ నిర్వహకులై యుండి, యొక్కొక్కడు కృపావరము పొందిన కొలది యొకని కొకడు ఉపచారము చేయుడి". 1 పేతురు 4:10

"ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయములన్నిటికిని ఒక్కటే పని ఏలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకని కొకరము ప్రత్యేకముగా అవయవములై యున్నాము. మన కనుగ్రహింపబడిన కృప చొప్పున వెవ్వేరు కృపావరములు కలిగిన వారమై యున్నాము." రోమా 12:4-6

ఇప్పుడు నీవు క్రైస్తవుడవై యున్నావు, దేవుని కుటుంబములో నీ స్థానము పొందుకోవలసిన ప్రాధాన్యత ఉన్నది. ఎఫెసీ పత్రిక 4 అ॥లో ఉన్న ఆ వచనం. సంఘములో సభ్యుల యొక్క 100% శాతం జోక్యం కలిగి ఉండటం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తుంది. వాస్తవానికి సంఘములో జరగవలసిన పనిని ప్రభువు వారు నిర్వహిస్తారు.

సంఘము యొక్క నిర్వహణ :

సంఘము అను శరీరానికి ప్రభువు శిరస్సు అయి ఉన్నాడు. ఇది ఏదో అలంకార రూపంగా మాట్లాడు విషయం కాదుగాని, ఆయన పూర్తిగా సంఘము యొక్క పనిని నిర్వహించడంలో నిమగ్నమైయుంటారు. ఆయన మనలను ఏమై ఉండాలని కోరుచున్నాడో, ఆయన మనం ఏమి చేయాలని కోరుచున్నాడో ఆ పని చేయడానికి సంఘమును నిర్వహించుచూ, నడిపిస్తూ, పర్యవేక్షిస్తూ మందను కాయుచూ ఉంటారు.

ప్రభువు సంఘంలో ప్రతీ ఒక్కరికీ వరములు ఇచ్చి (పనులు) సంఘము యొక్క పనిని నిర్వహిస్తూ ఉంటారు. ఈ వరములలో లేదా పని బాధ్యతలలో పెద్దలు పరిచారకులు, సువార్తికులు మరియు ఉపాధ్యాయులు కాకుండా సంఘములో ఉండే ప్రతీ సభ్యుడు ఉంటాడు. ఏ ఒక్కరూ కూడా అనవసరమైనవారు కాదు. ఏ ఒక్కరూ ప్రాధాన్యత లేనివారు కాదు. ఏ ఒక్కరూ వెలివేయబడినవారు కాదు. ప్రభువు సంఘము యొక్క పని నిమిత్తమై సంఘ సభ్యులకు ఆత్మీయ వరాలు అనుగ్రహిస్తూ ఆయన పరిశుద్ధాత్మ ద్వారా పనిచేస్తూ ఉంటారు.

ఆత్మీయ వరములు :

ఆత్మీయ వరములు విధులై యున్నవి. (పరిచర్యలు, ఒప్పగింతలు, పనులు మరియు సేవలు) క్రీస్తు శరీరంలో భ్యుడిగా నీవు వాటిని అభ్యాసం చేయవలసి ఉన్నది. రోమీయులకు 12:3-8 చూడుము. ఆత్మీయవరములు తలాంతులు కాదు. ఎదుకంటే తలాంతులు అవిశ్వాసులకు కూడా ఉంటాయి. కాబట్టి ఆత్మీయవరాలు. క్రైస్తవులకు మాత్రమే ఆత్మీయ వరాలు వ్యక్తిత్వ చిహ్నాలు కాదు. (ఓర్వగలగడం, ప్రయోజనకరమై దయ కలిగి ఉండటం కాదు)

గమనిక : ఈ పాఠములో బోధించబడిన అనేక రకములైన వరములు, శాశ్వతమైనవి, సేవా సంబంధమైనవై అద్భుతకరమైనవి కానివై, తాత్కాలికము కానివై యున్నవి. ఆశ్చర్యకరమైన వరాలు 1 కొరింథీ 12 లో ప్రస్తావించబడ్డాయి.

సంఘములో ఉన్న ప్రతీసభ్యుడు ముఖ్యమైనవాడే. ప్రతీ సభ్యుడు అవసరమైన వాడే. బహుశా నీవు సువార్తికుడిని కాదు, ఉపాధ్యాయుడుని కాదు అని అనుకోవచ్చు. శరీరానికి నేను అవసరం కాదు అని నీవు అనుకుంటున్నావేమో ? ప్రతీ ఒక్కరూ అలాగే ఆలోచిస్తే సంఘము ఏమి చేయాలి ? ప్రతీ ఒక్కరూ అలా ఆలోచిస్తారని ప్రభువు పిలువలేదు. ప్రతీ ఒక్కరికీ సమానమైన బాధ్యత సంఘములో లేదా ? సంఘమనే శరీరానికి ఉన్న అవసరతను బట్టి పరిచర్యలను పరిశుద్ధాత్మ సంఘములో ప్రతీ సభ్యునికి ఇస్తుంది. శిరస్సుగా ఉన్న ప్రభువుకి శరీరాన్ని ఏ విధంగా సమన్వయం చేయాలో తెలుసు. సంఘము యొక్క అవసరాలన్నీ తీర్చబడడానికి అనేక రకమైన పనులను, పరిచర్యలను ఆయన శరీరానికి ఇస్తూ ఉంటారు.

క్రీస్తు శరీరములో నేను ఎవరిని ?

మనలో ప్రతీ ఒక్కరం ప్రశ్నించుకోవలసిన ప్రశ్న ఇదే. దేవుడు మనకు అప్పగించిన పనిని నేను ఏ విధంగా తెలుసుకోగలను. క్రొత్త నిబంధనలో ఒకని యొక్క ఆత్మీయ వరాన్ని నిర్ణయించడానికి క్లుప్తమైన మార్గాలు జాబితా ఇవ్వబడలేదు. కొన్ని మార్గాలు లేదా విషయాలు సలహాగా చెప్పబడ్డాయి. అయితే వాటిని ఆ అంశంపై పూర్తిగా పరిగణనలోకి తీసుకోకూడదు. మన వ్యక్తిగత వరాలను నిర్ణయించడము లక్ష్యంకాదని గుర్తుచేసుకోవాలి. (నిర్ణయం మనదైతే) అయితే దేవుడు నిర్ణయించిన వరాలు ఏమిటి అని కనుగొనాలి. అయితే దేవుడు (క్రీస్తు, పరిశుద్ధాత్మ) "అయితే దేవుడు అవయములలో ప్రతీ దానికి తన చిత్త ప్రకారం శరీరములో నుంచెను" 1 కొరింథీ 12:18 అనే విషయాన్ని గుర్తుచేసుకోవాలి. ఈ ప్రశ్నకై నీ యంతట నీవు సమాధానము ఇవ్వడానికి కొన్ని సలహాలు ఇక్కడ ప్రస్తావించబడ్డాయి.

1) క్రైస్తవుడగుట :

ఈ విషయం తార్కికమైనది. ఏమిటంటే ఆత్మీయవరాలు క్రీస్తు శరీరము యొక్క సభ్యులకు దేవుని చేత ఇవ్వబడ్డాయి. అవి తలాంతులు కాదు గాని క్రీస్తు శరీరము యొక్క సభ్యులు చేయవలసిన విధులై యున్నవి.

2) దేవుని అధికారంలో నీ యంతట నీవు ఉండు :

నీవు క్రీస్తు లోనికి వచ్చేటప్పుడు లేదా వచ్చినప్పుడు తీసుకునే ఒక స్పష్టమైన, వ్యక్తిగత, విశేషమైన నిర్ణయమై నూతనంగా ఎప్పుడూ కొనసాగించవలసినదై యున్నది. నీ పూర్ణ హృదయంలో యెషయా చెప్పినట్లుగా "నేనున్నాను, నన్ను పంపుమని చెప్పు" యెషయా 6:8. ఆయనకు ఇష్టమైనట్టుగా వాడబడటానికి మనకు ఇష్టంలేకపోతే, ప్రభువా నేనేమి చేయాలి అని అడగడానికి సరిపోము.

3) ప్రార్థించు :

క్రీస్తు యొక్క శరీరములో దేవుడు నీకై ఉద్దేశించిన ఉద్దేశము కలదని నీకు తెలుసు. అయితే ఏమిటని దేవుని నీవు అడుగు ఆయన నీకు ఉత్తరమిస్తాడు. ఎందుకంటే కీర్తన 25:12 లో చెప్పినట్టుగా "యెహోవా యందు భయభక్తులు గల వాడెవడో వాడు కోరుకోవలసిన మార్గమును ఆయన వానికి బోధించును.

ఇతరుల అభిప్రాయములు  నీవు అడుగుతావు కానీ నీవు అడగవలసినది "సంఘము యొక్క శిరస్సును"

4) సంఘము యొక్క అవసరతలు పరిగణనంలోకి తీసుకో :

దేవుడు నానా విధమైన కృప విషయమై మంచి గృహ నిర్వాహకులై యుండి, యొక్కొక్కడు కృపావరము పొందినకొలది యొకని కొకడు ఉపదారము చేయుడి పేతురు గారు మనకు వివరముగా తెలియజేసారు. (1 పేతురు 4:10) వరాలు అనేవి పరిచర్యలు లేదా సేవలు సేవించుట. అనేది అవసరతను చేరుకొనుట లేదా తెలుసుకొనుటయే. వరముల యొక్క ముఖ్య ఉద్దేశ్యము ప్రజలకు విరామం లేకుండా చేయుటకాదుగాని అవసరతలను గుర్తించుటయే. కాబట్టి మనము సంఘము యొక్క అవసరతలను గుర్తించాలి. అత్యంత ఉపయోగకరమైన విషయం ఏమిటంటే హృదయంలో సేవకుని (దాసుని) స్వభావం అలవరచుకొనుట. యేసుద్వారా పిలువబడిన వారు ప్రత్యేకముగా అభ్యాసం చేసే సేవలే ఆత్మీయ వరాలై యున్నాయి.

5) క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడిన వరాలు ఒకసారి ఆలోచిద్దాం :

దేవుడు ఒక పరిచర్యను ఏమని పిలుస్తాడని ఆలోచించడం నీవు మొదలు పెట్టాల్సిన అవసరం ఉన్నది. ఈ జాబితా మీకు ఒక అవగాహన కలిగిస్తుంది. రోమా 12:3-8, 1 కొరింథీ 12:28, ఎఫెసీ 4:11, 12, 1 పేతురు 4:10, 11

క్రొత్త నిబంధనలో వరాలు గూర్చిన ఉదాహరణలు (పరిచర్యలు గూర్చి)

(ఇందులో తాత్కాలిక, అద్భుతాలు జతచేయబడలేదు)

దాసుడు (1 పేతురు 4:11, రోమా 12:9

ఉపాధ్యాయుడు (1 కొరింథీ 12:28, రోమా 12:7, 2 తిమోతి 1:11)

హెచ్చరించు వాడు (రోమా 12:8)

ఇచ్చువాడు (రోమా 12:8)

ఇచ్చి సహకరించువాడు (రోమా 12:8, 1 కొరింథీ 12:28)

దయ చూపించువాడు (రోమా 12:8)

నిర్వహించువాడు (1 కొరింథి 12:28)

మంద కాపరి, బోధించువాడు, కాయువాడు, కాపలాదారుడు (అపొ॥కా 20:28, ఎఫెసీ 4:11, 1 తిమోతి 3:1, 2, తీతు 1:5, 7)

సువార్తికుడు, బోధించువాడు, పరిచర్య చేయువాడు (1 కొరింథి 9:16, 17 ఎఫెసీ 4:11, 2 పేతురు 2:5, 1తిమోతి 4:6, 2 తిమోతి 1:11)

దాసుడు (1 తిమోతి 3:8)

ఈలాగు ప్రభువును సేవించడంలో నీవు చేయాల్సిన పనులు అనేకమైనవి ఉన్నవి. ఉదాహరణకు :

వివాహానికి ముందు/ వివాహానికై యోచన చెప్పుట

యౌవన సమూహాలు గూర్చి కార్యక్రమాలు నిర్వహించుట.

సమాధి కార్యక్రమం దగ్గర కీర్తనలు పాడుట.

సంఘ కార్యదర్శి

ప్రభురాత్రి భోజనం సిద్ధ పరచుట

సంఘ కార్యక్రమాల పత్రికను (బులెటిన్) తయారుచేయుట.

(కేవలము ఇవి చేస్తే చాలు అనుకోవద్దు. ఇంకా చేయడానికి ప్రస్తావించిన కార్యక్రమాలు అనేకమైనవి క్రొత్త నిబంధనలో ఉన్నాయి. అవి అన్నీ వేరేరకం ఉన్నాయి

దీనిని బట్టి గ్రహించవలసిన విషయం ఏమిటంటే వరాలు గూర్చి ఒక ప్రత్యేకమైన జాబితాలేదు. మనము గ్రహించవలసిన సత్యమేమిటంటే సంఘము ఎంతకాలము అవసరతలు కలిగి ఉంటుందో, అంతకాలము కూడా సేవలు/వరాలు గూర్చిన

జాబితా పొడిగించబడుతూ ఉంటుంది. కాబట్టి మనం మన సేవను విస్తృత పరచవలసిన అవసరం ఉన్నది. జరగవలసినది, జరిగింపవలసినది ఏదైతే ఉందో దానిని చేయడానికి నీవు అవసరతను వెతకవలసిన అవసరం ఉన్నది.

6) సేవించుటకు అవసరాల కొరకు ఎదురుచూచుట :

సేవించుటకు అలవాటు పడిన నీవు, ఆ అలవాటును వృద్ధిచేసుకుని, దేవుని సేవించుటకు నీవు తెరవాల్సిన తలుపులు తెరువడం ప్రారంభించాల్సిన అవసరం ఉన్నది. సమయం గడిచేకొద్దీ ఆయన నడిపింపును చవి చూడాల్సి ఉంటుంది. ఆ సేవలను అభ్యసించడానికే సభ్యులు యేసుచేత పిలువబడ్డారు. మన మందరమూ సేవించాలి. అయితే సేవించడానికిసంఘంలో ప్రత్యేకంగా పరిచారకులు ఉంటారు. మనమందరమూ కూడా సువార్తను ప్రకటింపవలసి ఉన్నది. అయితే ప్రకటించడానికి సంఘంలో ప్రత్యేకంగా సువార్తికులు ఉంటారు. మనం అందరం దయను అభ్యాసం చేయవలసి ఉన్నది. అయితే అభ్యసించడానికి క్రైస్తవులు ఉన్నారు. అందరూ సహకరించవలసిన వారై యున్నారు. అయితే నీవు కూడా కొంత సహకరించాలి.అందరూ ఒకనినొకడు శ్రద్ధ కలిగి ఉండాలి. అయితే ప్రత్యేకంగా కాపరులు ఉంటారు.

మనము అనేక సేవలులో జోక్యం కలిగి ఉండాల్సిన అవసరం ఉన్నది. అయితే కొన్ని ప్రత్యేకంగా చేయడానికి పిలువబడిన సేవలు కూడా ఉన్నాయి. ఇవి మన వరాలు. సరైన ప్రశ్న ఏమిటంటే "ప్రభూ! నేనేమి చేయాలని నీవు కోరుచున్నావు ? ప్రభువా ఏ సేవ చేయుటకు నన్ను సమర్పించుకోమంటావు ?" ఇది ఎలా ఉందంటే ఒక విద్యార్థి చిన్నప్పటి నుండి అనేక అంశాలు చదువుతాడు కానీ ఏదో ఒక అంశంపై ప్రత్యేక అధ్యయనం చేస్తాడు.

7) సంఘ నాయకత్వం నుండి సలహాలు వెతకుట లేదా స్వీకరించుట :

ఎఫెసీ 4:11,12 ఏమని చెప్పుచున్నది. పరిశుద్ధులకైన పరిచర్యకై ఈ వరాలు ఇవ్వబడ్డాయి.
నాయకత్వానికై నీకు ఇవ్వబడిన మంచి వరాలు జాగ్రత్తగా ఉపయోగించు.

8) మొదటిగా ప్రయత్నించుట :

నీవు దేవునికి ప్రార్థించి, పరిచర్యల జాబితాను తీసుకుని, సంఘము యొక్క అవసరతలను గుర్తించి, దేవుడు నీకు అనుగ్రహించిన పనిని జాగ్రత్తగా నిర్వహించు. ఇష్టపడిన హృదయంతో నిజాయితీగా ప్రభువుని అడిగి ఆయన ఎప్పుడూ నీకు తలుపులు తీస్తాడనే విషయం జ్ఞాపకం ఉంచుకుని ఆయన నడిపించే దిశగా ప్రయాణించుటకు మొదటి ప్రయత్నం చేయుటకు ముందడుగు వేయుము.

ఆలోచన వచ్చిందా ? ఇవ్వబడిన మెట్లు ప్రకారం వెళ్ళుము. దేవుని నుండి పొందిన కృప విషయమై నీకు ఇవ్వబడిన వరాలు ప్రభువుని సేవించుటకై ఒకనికొకడు ఉపచారము చేసుకొనుడి. నీవు చేయదలచిన మంచి నీవు చేయుటకు దేవుడు నిన్ను దీవించును గాక !

ఫలవంతముగా మరియు విస్తారముగా ఉండు

పాఠము-45

జీవులు అనేవి వాటి యంతట అవే విస్తరించబడతాయి. తల్లిదండ్రులచేత ప్రేమింపబడిన బిడ్డకి మరలా తాను తన బిడ్డలను ప్రేమించవలసిన సమయం, అవకాశం వస్తుంది. దేవుడు ఆదాము, హవ్వలకు ఈలాగు చెప్పాడు, "మీరు ఫలించి అభివృద్ధి పొందుడి". దేవుని నుండి కలిగిన ఈ ఆశీర్వాదం వలన మనం ఇక్కడ ఉన్నాము. అయితే ఆత్మ సంబంధమైన జీవితంలో కూడా మనం ఫలించి అభివృద్ధి పొంది విస్తరింపవలసిన అవసరం ఉంది. ఆత్మీయంగా విస్తరించడానికే మనము జన్మించి, జీవించి యున్నాము. శిష్యులు మరలా శిష్యుల్ని తయారుచేయాల్సిన అవసరం ఉన్నది.

"నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును. ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును" యోహాను 15:2.

"సమస్త జనులను శిష్యులుగా చేయుడి" మత్తయి 28:19

"మంచి నేలను విత్తబడిన వాడు వాక్యము విని గ్రహించువాడు. అట్టివారు సఫలులై యొకడు నూరింతలుగానూ, ఒకడు అరువదంతలుగాను ఒకడు ముప్పదంతలుగాను ఫలించుననెను" మత్తయి 13:23

విస్తరణను గూర్చిన సూత్రము :

సంఘము ముప్పదంతలుగా, అరువదంతలుగా మరియు నూరంతలుగా విస్తరింజబడితే ఎలా ఎదుగుతుందో నీవు

ఊహించగలవా ? అది విచిత్రముగా ఉంటుంది. అంతకంటూ విశేషమైన సంగతి ఏమిటంటే, క్రీస్తు శిష్యుడైన ప్రతీవాడు ప్రతీ సంవత్సరం ఒక శిష్యుని తయారుచేస్తే మరింత ఎదుగుదల కనిపిస్తుంది.

నీవు చదువుచున్న ఈ కాగితమును రెండంతలుగా మడతపెడితే దాని మందం రెండతలు అవుతుంది. 10 మడతలు అలాగే 39 మడతలు పెట్టి దాని యొక్క ఎత్తు, మందం పెరుగుతూ ఉంటుంది. దాని కొలతలు అవసరం అయితే లెక్కించు యంత్రంతో నీవు దానిని గుణించుకోవచ్చు. విస్తరణను గూర్చిన సూత్రము ఇదే.

సంఘము యొక్క కల :

చిన్నది మొదలు పెద్దది వరకూ ఈ సమాజంను మనం మార్చాలని అనుకుంటున్నాము. తోడేలును మనం గొర్రెతో నివసించునట్లు చేయాలి. చిరుతపులి మేకపిల్లతో కలిసి పండుకొనుట మనం చూడాలి. నాగుపాము పుట్టయొద్ద పాలు త్రాగు బిడ్డ ఆడటం చూస్తాము.

“నా పరిశుద్ధ పర్వతమందంతటను ఏ మృగమును హాని చేయదు. సముద్రము జలముతో నిండియున్నట్టు లోకము యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండి యుండును. (యెషయా 11:11)

హత్య, దొంగతనము, హింస లేని ప్రపంచం అశ్లీల సాహిత్యం లేని చిత్రాలు, భిక్షకులు లేని వీధులు, దోపిడీ లేని వ్యాపారం, గొడవలు లేని గృహాలు, త్రాగుడు కార్యక్రమాలు జరిగించు పొరుగువారు, ఉన్న సమాజంలో నివసిస్తానని నీవు ఊహించావా ? “నీవు కలకంటున్నావు?” సంఘము చాలా చిన్నది, పేదది, యౌవనస్తులు ఎక్కువ, అందువలన మేముచేయలేము” అని చాలామంది చెప్తూ ఉంటారు.

ఒకవేళ ధనవంతులమయినప్పటికీ, శక్తిమంతుల మయినప్పటికీ, 1000 సం॥ల అనుభవం ఉన్నప్పటికీ మేముచేయలేము అని చెప్తూ ఉంటాము. అది కేవలం దేవుని శక్తిచేత మాత్రమే జరిగింపబడుతుంది. అయితే స్వప్నానికి, నిజానికి తేడా దేవుడే.

అయితే మన కల ఎలా నెరవేరుతుంది. మిలటరీ సైన్యం, రాజకీయ సైన్యం ద్వారా నెరవేరే కార్యక్రమాలు కావు అవి. అయితే సువార్తే మన ఆయుధం. చీకటిలో నుండి యేసుక్రీస్తు యొక్క ఆశ్చర్యకరమైన వెలుగులోనికి ప్రజలను తీసుకురావడానికి జీవితాలను అంకితం చేసుకున్న ప్రజలము మనము.

నూతన సృష్టి అయిన నీవు విస్తరణ సూత్రం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇంతకు ముందు చెప్పినట్లుగా 39 సార్లు × 39 సార్లు కాగితాన్ని మడతపెట్టితే అది చంద్రుని అందుకునేంత ఎత్తుగా అవుతుంది.

నూతన క్రైస్తవుడు ప్రతీ సంవత్సరం ఒక నూతన క్రైస్తవుని తయారుచేస్తే సంఘము యొక్క సంఖ్య బిలియన్లలోకి మారుతుంది. ఈ విధంగా భూమి మీద అనేకమంది క్రీస్తు అనుచరులు విస్తరిస్తారు. విస్తరణ సూత్రంను ఆలోచించుట అనేక విషయాలలో మనకు సహకారం అవుతుంది.

సంఖ్యలో విస్తరించుట అనేక ఫలవంతమైన కల :

మొదటగా ఈ విషయం మనకు ఆసక్తిని, ప్రేరణను పుట్టిస్తుంది. :

దీనిని మనం చేద్దాం, ప్రపంచాన్ని మార్చుదాం. దేవుని కుమారుని గూర్చిన జ్ఞానం ద్వారా అనేక బిలియన్ల ప్రజలను రక్షణలోకి నడిపిద్దాం. అది ఇప్పుడే ప్రారంభిద్దాం.

రెండవదిగా, యేసుద్వారా ఈ ప్రపంచాన్ని మార్చడం ఎంతో తెలివైన కార్యక్రమంగా ఉంటుంది.

“నీవు అనేక సాక్షులయెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు, సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము” 2 తిమోతి 2:2

“వారి వాక్యము వలన నా యందు విశ్వాసముంచు వారందరును ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను.” యోహాను 17:20

“కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటి నన్నింటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను”.

ఇది యేసు యొక్క ప్రణాళిక : శిష్యులు శిష్యులను చేయుట, ఆజ్ఞాపించబడిన విషయాలు చేయుటకు బోధించుట యేసు యొక్క ప్రణాళిక.

నీ పట్టణంలో సువార్త ప్రకటన అనేది గొప్ప వ్యక్తుల ద్వారానో, గొప్ప ఆర్థిక వనరులద్వారానో వేదాంత విద్యలో పిహెచ్.డి. సైన్యం ద్వారానో జరిగేది కాదు. అది భవనాలు, ధనము లేదా అభివృద్ధి నొందిన సైన్యం, గొప్పవారి ద్వారా జరుగు కార్యక్రమాలు కాదు. అయితే అది నీవు నీ విశ్వాసాన్ని నీ నుండి మరొకనికి నీ వ్యక్తిగతంగా నిజాయితీగా పంచుకున్నప్పుడు, నీవు పంచుకున్న విధంగా ఆ వ్యక్తిని ఇతరులకు పంచుకోమని బోధించినప్పుడు ఈ విధంగా భూమియొక్క ఈ అంచునుండి ఆ అంచునకు దేవుని రాజ్యము విస్తరించబడుతుంది.

మూడవదిగా, శిష్యుడిగా ఉండుట లేదా శిష్యులను చేయుట అను అవసరతను, విస్తరణ సూత్రం చూపిస్తుంది :

సులువుగా మనుష్యులకు బాప్తిస్మం ఇవ్వడం కాదు. మత్తయి 28:19 లో యేసు శిష్యులకు బాప్తిస్మం ఇవ్వమని ఆజ్ఞాపించారు. యేసుని ప్రతీ ఒక్కరూ అనుసరించాలనేది యేసు యొక్క ప్రణాళిక. అయితే సంఘములో పెద్దలు, సువార్తికులు, ఉపాధ్యాయులు ఉంటారు కాని ప్రభువు యొక్క ఆలోచన యేసుకు అంకితమైన ప్రతీ ఒక్కరూ యేసులా ఉండాలని యేసు వారి ప్రణాళిక.

బాప్తిస్మం యొక్క నిజమైన అర్థం "మార్పు చెందిన ప్రజలు" పాపము విషయంలో స్వార్థం విషయంలో చనిపోయిన ప్రజలు. మనము క్రీస్తుతోకూడా పాతిపెట్టబడినవారమై నూతన జీవితం కొరకు తిరిగి లేపబడ్డవారము. బాప్తిస్మం అంటే కొత్త జన్మ నుండి కొత్తజీవితంలోకి అడుగుపెట్టుట.

నీవు ఇప్పుడే ప్రారంభించగలవు :

నీకు సాధ్యమైనది నీవు చేస్తే, ప్రభువు నీకు మరింతగా సహాయం చేస్తాడు. అన్ని అవకాశాలయొక్క ప్రయోజనం నీ కుటుంబం నుండి, పొరుగువారి నుండి సహ ఉద్యోగుల నుండి ఉపయోగించుకో. వ్యక్తిగత మాటలలో, బహిరంగ సువార్త ప్రకటనలో, దాతృత్వ కార్యములలో దేవుడు నీకు అనుగ్రహించిన వరాలు ఉపయోగించు. ఈ విస్తరణ సూత్రం అభ్యాసం చేయడానికి ప్రారంభించు.

"పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకములోనికి వచ్చెను" 1 తిమోతి 1:15

యేసు చేసిన అదే పని నీవు చేయుటకై ఈ లోకములో ఉన్నావని గుర్తుంచుకో.

యేసు ప్రభువు :

పాఠము 46 :

"అదేమనగా .... యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకుని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని, నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు" రోమా 10:9

"ప్రతి వాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతి వాని నాలుకయు, తండ్రి యైన దేవుని మహిమార్థమై యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును" ఫిలిప్పీ 2:10-11

"పరలోకమందును, భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది" మత్తయి 28:18-20

యేసుని ప్రభువు అని పిలుచుటలో అర్థమేమిటి :

ఆ పదము యొక్క అర్థం ఏమిటంటే రాజు, మొదటివాడు, ఏకైక అధికారము, ప్రధాని, చక్రవర్తి, అధికారి, చక్రవర్తి, శిరస్తు. అయన ఏమి చెప్పారు, వెళ్ళు ఆయన సలహా ఇవ్వడం లేదా సిఫారసు చేయడం. యేసు ఆజ్ఞాపించాడు. ఈ విశ్వం అంతా అంగీకరించింది. యేసు ప్రజలతో దయ్యాలతో, ప్రకృతితో మాట్లాడిన విధానం మరియు వచ్చిన స్పందనలు వినండి.

మార్కు 1:17 : సీమోను , అంద్రెయతో "నా వెంబడి రండి" వారు వెంటనే వారి వలలు విడిచి ఆయనను అనుసరించారు.

మార్కు 5:41 : సమాజమందిరపు అధికారి "చిన్నదానా, లెమ్ము" వెంటనే ఆ కుమార్తె లేచి నడిచింది.

యోహాను 11:43 : సమాధిలో ఉన్న లాజరుతో "లాజరు, బయటకు రమ్ము" ప్రేత వస్త్రాలతో చనిపోయినవాడు బ్రతికాడు.

మార్కు 9:25 : అపవిత్రాత్మతో "వానిని వదిలి పొమ్ము, వానిలో ప్రవేశింపవద్దు"

మార్కు 5:8 : దెయ్యముతో "అపవిత్రాత్మ ఈ మనుష్యుడిని విడిచి పొమ్ము"

మార్కు 1:41 : కుష్టురోగితో "శుద్ధుడవు కమ్ము" వెంటనే కుష్ఠురోగము వానిని విడిచెను, వెంటనే శుద్ధుడాయెను.

మార్కు 2:11 : పక్షవాయువు గలవానితో "నీవు లేచి నీ పరుపెత్తుకొని యింటికి పొమ్మని" చెప్పెను. వాడులేచి పరుపెత్తుకొని వారందరి యెదుట నడిచిపోయెను.

మార్కు 2:14 : సుంకపు మెట్టునొద్ద లేవికి "నన్ను వెంబడించుము" అతను లేచి ఆయనను వెంబడించెను.

మార్కు 4:39 : గాలి, అలలతో "నిశ్శబ్దమై ఊరకుండుము" గాలి అణిగి, మిక్కిలి నిమ్మళమాయెను.

ఆయన ఎవరిని అడగనవసరంలేదు. "దయచేసి" అని అడగనవసరంలేదు. ఆయన ఆజ్ఞాపిస్తాడు. ఖచ్చితంగా అందరూ ఆయనకు లోబడాలి.

ఉన్న రెండు రాజ్యాలలో ఏద ఒకదానిలోనే మనము నివశిస్తాము :

మనము నివసించే రాజ్యము వెలుగు సంబంధమైనదైనా అయి ఉండాలి లేదా చీకటి సంబంధమైనదై అయినా అయి ఉండాలి. అయితే అది కేవలం మన కోరిక మేరకు మాత్రమే అయి ఉంటుంది. చీకటి రాజ్యములో ఎవరు ఇష్టము వచ్చినట్టు వారు చేస్తారు. పూర్తి స్వాతంత్ర్యం ఉంటుంది. మునిగిపోయి మంచుకొండల్లో యిరుక్కుపోయిన నావకు నావికుడిగా ఉండుట. ఈ ఓడకు రంధ్రం ఉంది. మనం కొద్ది క్షణాల్లో మునిగి పోబోతున్నాము. అయితే మనకు రక్షించే పడవలు లేవు. కాబట్టి ప్రతీ ఒక్కరూ ఎవరు ఇష్టం వచ్చినట్టు వారు చేయవచ్చు. 2వ తరగతి లేదా భవనంలో ఉన్నవారు క్రిందికి వచ్చేసి పానీయాలు త్రాగవచ్చు ఎవరూ ఏమి చెల్లింపనవసరంలేదు.

భోజనాలు ఉచితంగా తినవచ్చు. బాస్కెట్‌బాల్ ఆడుకోవచ్చు ఈ సామాగ్రి పగులగొట్టవచ్చు కూడా (వంటగదిలో) అయితే కొంతమంది ఇలా ఆలోచింపవచ్చు :

ఈయన మంచి నావికుడు. మనకు ఇష్టం వచ్చినట్టు మనలను చేయమంటున్నాడు. "భలే. అయితే కొద్ది సమయములో వారంతా సముద్రంలో చనిపోతారు. అయితే చీకటి రాజ్యంలో ఒకే ఒక నియమం ఉంటుంది. ఏమిటంటే "నీకు ఇష్టము వచ్చినట్టు నీవు చెయ్యి" దురలవాట్లు, కామము, స్వార్థము, గర్వము, త్రాగుడు, పిసినారి తనం. అయితే నీవు నా సామ్రాజ్యానికి నేను రాజుని. అని అనుకుంటావు. ఆ చీకటి ఆత్మలచేత నీవు నడిపించబడతావు. అగ్నిలో త్రోయబడతావు.

అయితే మరొక రాజ్యం ఉన్నది (కొలస్సీ 1:13) ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను.

అంటే మునిగిపోయే ఓడలో నుండి మరొక ఓడలోకి మార్చబడ్డాము.అయితే ఇది వెలుగురాజ్యము. ఈ రాజ్యంలో ఒక నియమం ఉన్నది. "నీ ప్రభువు ఆజ్ఞాపించినట్టుగా చేయుట" చీకటి రాజ్యంలో ఎవరికి ఇష్టమైనట్టు వారు చేయుదురు. వెలుగు రాజ్యంలో రాజైన యేసు ఇష్టమైనట్టుగా చేయుదురు. విశాలం, ఇరుకు, సమానమైన 3 త్రోవలు ఉండవు. కేవలం రెండు మాత్రమే ఉంటాయి. యేసు ప్రభువైయున్నాడు.

ప్రభువుకు నీవు లోబడవలసియున్నది :

యేసు ప్రభువై యున్నాడు. ఆయనను అన్ని విషయాలలో ఆయనకు లోబడియుండాలి. వేరే మార్గంలేదు. అయితే నేను ఆయనకు అంకిత మవ్వాలి లేదా యేసు ప్రభువుకాదు అని అయినా ఒప్పుకోవాలి.

క్షమాపణను గూర్చిన ఉదాహరణను పరిగణనలోకి తీసుకోండి : మత్తయి 6:14, 15

ప్రభువు ఆయన శిష్యులకు చెప్పారు. మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును.

యేసు అడుగలేదు, సలహా ఇవ్వలేదు ఆయన శిష్యులకు ఇచ్చిన కడపటి తీర్పు ఏమిటంటే "నీవు క్షమింపక పోయిన యెడల, నీవు క్షమింపబడవు". వాదనసమయం చివరలో ఇది ఒక అవకాశము కాదు. ప్రభువు వారితో ఇది చేయదగినది గానో, లేదా క్షమిస్తే బాగుంటుందనో చెప్పలేదు.

ఆయన మనవి చేసుకోలేదు. : "మనము దేవునికి ఋణపడి ఉన్నామని", "అది మంచిదై యుండి ఉంటుంది", క్షమించుట అనునది చాలా అందమైనది. "మీకు ఇంకా బాగా నిద్ర పడుతుంది" నీవ క్షమించినట్లయితే నీవు మరింత ఆనందంగా ఉంటావు" "అది నీవుచేయి లేదా నీవు కోల్పోతావు" అని యేసు చెప్పెను. ఒక సారి యేసు ఆ విధంగా చెప్పిన తర్వాత మనం మనము ఆ విధంగా చేస్తామా ? లేదా చెయ్యమా అని ఆలోచించుకోవాలి. మన యొక్క నిత్యజీవమును గూర్చిన గురి. మన నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. క్షమాపణను గూర్చిన అంశమును మనం ఎల్లప్పుడూ వాదించుచూ/అధ్యయనం చేస్తూ ఉండవచ్చు. క్షమించకపోవడానికి, మనం క్షమాపణ వెంబడి క్షమాపణను ప్రయత్నం చేయకపోవచ్చును. యేసు మనకు ప్రభువై యున్నాడు. మనము ఆయనకు అంకిత మవుతామా ? లేదా ఆయనను నిరోధిస్తామా ?

యేసు ప్రభువైయున్నాడు ఎందుచేతనంటే ఆయన మనలను కొనియున్నాడు :

"విలువ పెట్టికొనబడిన వారు గనుక మీ దేహముతో దేవుని మహిమ పరచుడి" 1 కొరింథీ 6:20 ఎవరి దగ్గర నుండి ఆయన మనలను కొన్నారు ? మనపూర్వపు యజమాని అయిన, శత్రువగు అపరాధి నుండి మనలను కొన్నాడు? ఏమి ఆయన చెల్లించారు మనకై ? అంటే స్వరకమిచ్చి మనలను సంపాదించారు (అపొ॥కా 20:28)

మనము ప్రభువైన యేసుక్రీస్తుకి దాసులమై (డౌలాస్) యున్నాము. అది మన మీద బలవంతంతో కూడిన పనికాదు. అయితే మనలను మనమేదేవుని ఉగ్రతను, తప్పించుకోవడానికి, సమృద్ధి జీవం పొందడానికి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్న ఆయనకు అప్పగించుకోబద్ధులమై యున్నాము. అయితే భౌతిక సంబంధమైన దాసులపట్ల యజమానులు ప్రవర్తించు రీతిగా ఆయన తిట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం చేయడు.మన ప్రభువు మన నిత్యత్వం కొరకై యజమానై యున్నాడు.

మనయొక్క ఇష్టము గూర్చి మనము ఆలోచించకుండా, ప్రభువుయొక్కచిత్తము మనము చేయబద్ధులమై యున్నాము. అయితే దాసుడు మరలా ఆ యజమానుడైన ప్రభువుకి భయపడి నొప్పించకుండా జీవించాలి.

మన ప్రభువు మంచివాడు, దయగలవాడు, అందుచేత మననం చేయు ప్రతీ పనిలోను మనము ఆయనను సంతోష పెట్టబద్ధులమై యున్నాము. మన కుటుంబములో ఆయన కోరినట్టుగా చేయుదుము. ప్రభువు సంఘమును ప్రేమించి, దాని కొరకు ప్రాణము త్యాగము చేసిన రీతిగా భర్త తన భార్యను, స్త్రీలు కూడా తమ భర్తలకు లోబడవలసినవారై, ప్రభువు యొక్క శిక్షలోను, బోధలోనూ వారిని పెంచవలసిన వారై యున్నారు. పిల్లలు క్రీస్తును గౌరవించి లోబడినట్టుగా తమ తల్లిదండ్రులకు లోబడవలెను. యజమానులు తమ యజమానుడైన ప్రభువుచేత ప్రేమించబడినట్టుగా తమ పనివారిని ప్రేమించవలెను.పనివారు కూడా తమ ప్రభువుపట్ల నమ్మకముగా ఉన్నట్టుగా తమకు జీతము ఇచ్చే యజమానుల విషయంలో నమ్మకముగా ఉడవలెను. నీవు చేయదగిన మంచిపని చేస్తూ నిజాయితీతో ఆయనను సేవించుము. "మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్పూర్తిగా చేయండి" కొలస్సీ 3:23

నీవు ఆయన దాసుడవు

పాఠము 47

డౌలస్ అను పదమునకు దాసుడు అని అర్థమైనప్పటికీ, మనము చదివినప్పుడు ఆ దాసుల యొక్క బాధ్యతలను ప్రభువు వారు ఎంతగా నొక్కి వక్కాణించారో మనకు తెలుసు. ప్రభువు దాసులు యంత్రపు మనుష్యులుగా పనిచేయరు. ప్రభువు యొక్క దాసుడు అంటే ఎలాంటి సొంత ఆలోచనలు లేకుండా కేవలం యాంత్రికంగా పనిచేసే మరమనిషి లాంటి వాడు కాదు.

దానికి వ్యతిరేకముగా ప్రభువుయొక్క దాసులు అనగా నిజాయితీకి మారుపేరు మరియు నమ్మకమైనవారు. అలాంటి వారిమీద యేసు తన యొక్క స్వాస్థ్యము పట్ల బాధ్యతను అప్పగించారు. వారే నిజమైన క్రైస్తవులు. మన ప్రభువైన యేసుక్రీస్తు దాసులు యొక్క నిజమైన పరిస్థితి ఇదే. ఆయన స్వాస్థము పట్ల నమ్మకమైన పనివారము మనమే. యేసు మనకు ప్రభువుగా ఉండుట అంటే ఆయన ఇంటిమీద అధిపతిగా నుండుటయే. అలాంటి బాధ్యతలుగల క్రైస్తవులము మనము. దేవునికి సంబంధించిన వాటిపట్ల కార్యనిర్వహణాధికారియే క్రైస్తవుడు. దేవుడు నీపట్ల నమ్మకముతో మనకు అప్పగించబడిన కొన్ని విషయాలు మనము అధ్యయనము చేద్దాం.

ధనము : వాస్తవానికి భూమిమీద నీది ఏదియూ లేదు. సమస్తము దేవునివైయున్నవి. అయితే ఆయన వాటిమీద దేవుడు మనకు బాధ్యత అప్పగించియున్నాడు. ఆయన అప్పగించిన విషయాలలో ధనము కూడా ఒకటి (జీతము లేదా ఆస్తులు మరేమైనా) క్రింద ఇవ్వబడిన బైబిలు సత్యాలు పరిశీలించండి.

కీర్తనలు 24:1 "భూమియు దాని సంపూర్ణతయు లోకమును, దాని నివాసులును యెహోవావే"

హగ్గయి 2:8 వెండి నాది, బంగారు నాది, ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు"

అపొ॥ 4:32

"విశ్వసించిన వారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై ఉండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు. వారికి కలిగిన దంతయు వారికి సమిష్టిగా ఉండెను."

నీవు నీ ధనాన్ని ప్రభువుకి ఇవ్వాలనుకున్నప్పుడు :

ఒక ముఖ్యసూత్రాన్ని గుర్తుంచుకో ప్రభువుకి ధనాన్ని ఇవ్వడానికి ముందు, నిన్ను నీవు ప్రభువుకు అర్పించుకొనము. 2 కొరింథీ 8:5

ఇదియుగాక మొదట ప్రభువునకును, దేవుని చిత్తమువలన మాకును తమ్మును తామే అప్పగించుకొనిరి. ఇంతగా చేయుదురని మేమనుకొనలేదు.

రోమా 12:01 :

కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

ఉత్సాహముగా ఇచ్చువానిని దేవుడు ప్రేమించును : (2 కొరింథి 9:7)

ఒక విహార యాత్రకు వెళ్ళిన భర్త తిరిగి వచ్చేటప్పుడు, తన భార్యకోసం ఒక బహుమతి తెచ్చినట్లుగా ఊహించుకొండి. అయితే ఆ భర్త ఆ బహుమతిని నేలమీద పడవేసి "తీసుకో, అది నీ కోసమే తెచ్చాను" అనిచెప్పాడు. ఆ భార్య ఆ బహుమతిని అంగీకరిస్తుందా ? నీకు ప్రియమైన తల్లి నీ యింటికి భోజనము చేయడానికి వచ్చినప్పుడు మిగిలిన భోజనాన్ని ఆమెకు పెడతావా? లేదా శ్రేష్టమైన భోజనం పెడతావా ? అయినప్పటికీ దేవునికీ ప్రేమతో అర్పణలు అర్పించు. లేదా దేవుడు నీ అర్పణను అంగీకరించడు లేదా ఆనందింపడు.

దాతృత్వంతో ఇచ్చువానిని దేవుడు ఆశీర్వదిస్తాడు :

2 దినవృత్తాంతములు 31:10 మలాకీ 3:10, 2 కొరింథీ 9:6, చదవండి. దేవుడు ఖచ్చితంగా పెట్టుబడి మీద 10,000% శాతం వడ్డీని నీకు తిరిగి చెల్లిస్తాడు. (మత్తయి 19:27-29)

దాతృత్వంగా ఇవ్వని వానికి దేవుడు దీవించడు :

మలాకీ 3:8-9, మరియు అపో॥కా 5:1-11 చదవండి

పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యము : అపో॥ 20 : 35

ప్రోగు చేయుటను గూర్చి కొంతమంది మాట్లాడుటకు భయపడతారు. ఎందుకంటే వారు దానిని దుర్వినియోగం చేయుటకు ఇష్టపడరు. కొన్ని మతాలు అయితే కేవలం ధనాన్ని పొందుకోవడమే ఆనందంగా భావిస్తారు. ఇచ్చువాని యొక్క దీవెనను మనము దొంగలించకూడదు.

ఇచ్చుచూ దేవుని యొద్ద నుండి పొందుకొనుచూ ఉన్నవాడు దీవించబడునట్టుగా కేవలం ఇవ్వకుండా పొందుకోవాలని చూచేవాడు దీవించబడడు.

నేనెంత యివ్వవలెను :

మోషే ధర్మశాస్త్రము చొప్పున యూదులు దశమభాగము 10% ఇచ్చేవారు.  మోషే ధర్మశాస్త్రం ఇప్పుడు అమలులో లేదు. గలతీ 3:24-25. అదే సూత్రం ఇప్పుడు అమలులో లేదు. 1 కొరింధీ 16:2. ప్రతీవాడు తాను వర్ధిల్లిన కొలది ఇవ్వవలెనని క్రొత్త నిబంధన బోధించుచున్నది. అయితే ఎలాంటి భాగము ఇచ్చుట విషయంలో చెప్పబడలేదు. కానీ దేవుడు నిన్ను యూదుని కంటే ఎక్కువగా దీవించాడా ? లేదా తక్కువగా దీవించాడా ? ఇచ్చుటకు కొన్ని మార్గాలు ఉన్నాయి. సంఘములో ప్రోగు చేయుట, సాధారణంగా ధర్మము చేయుటకు అభ్యసించుట, ప్రత్యేకముగా ఇచ్చుట మరికొన్ని విషయాల విషయంలో.

నేనే ధనవంతుడనైతే చాలా ఇచ్చేవాడినే అని చెప్పకుండా పేదరికంలో ఇవ్వడం నేర్చుకో. లూకా 16:10

సమయము :

మనకు అందరికి సమానంగా ఇచ్చిన ఒకే ఒకటి సమయం. ప్రతీ ఒక్కరికి రోజుకి 24 గంటలు సమయం ఉంటుంది. సమయమును ఉపయోగించుటను గూర్చి బైబిలు ఏమి బోధించుచున్నది : కీర్తనలు 90:12

మాకు జ్ఞాన హృధయము కలుగునట్లుగా చేయుము. మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము. యోహాను 9:4

పగలున్నంతవరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండవలెను. రాత్రి వచ్చుచున్నది. అప్పుడెవడును పనిచేయలేడు.

ఎఫెసీ 5:15-17 : దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు అజ్ఞానులవలెకాక, జ్ఞానులవలె నడచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో

గ్రహించుకొనుడి.
కొలస్సీ 4:5 :  సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు.
నీవు నీ దినమును పూర్తిచేయుట ఎట్లు ?
దేవుని సన్నిధిలో ఉండుటకు కేటాయించుకొనుము, స్తుతించుట, ప్రార్థించుట, మరియు ధ్యానించుట.
నీ కుటుంబము కొరకు : సభ్యులతో మాట్లాడుటకు మరియు సరదాగా గడుపుటకు
సంఘము కొరకు  : గ్రంథమును అధ్యయనం చేయుట కొరకు. మాట్లాడుటకు మరియు సేవ చేయుటకు,.
నీ కొరకు నీవు సమయము కేటాయించు కొనుము. ఆటలు, చదువుట మరియు విద్యకొరకు.
ఇతరుల కొరకు సమయము కేటాయించుకొనుము. నశించిన వారి కొరకు, అవసరతలలోఉన్న వారి కొరకు.
ప్రణాళిక వేసుకొనుట కొరకు - వారమంతటి కొరకు ఒకసారి  ప్రణాళిక సిద్ధము చేసుకొనుము.
దేవుని సేవించుట కొరకు సమయము కేటాయించుకొనుము. నీ పరిచర్య సంపూర్ణముగా ఉండునట్లు చూచుకొనుము.

ఒక వారములో మనము 168 గంటలు సమయము ఉన్నట్లయితే 56 గంటలు నిద్ర, 40 గంటలు పని, 24 గంటలు భోజనము, మరియు స్నానము కొరకై. సమయము కేటాయించగా ఇంకా కేవలం 48 గంటలు మాత్రమే ఈ పనులు చేయుటకు అవకాశం ఉంటుంది.

సమయము దుర్వినియోగం  చేయుట :
బద్ధకము మరియు తారుమారు :  2 థెస్సలోనే 3:11
సోమరివాని మనస్సు దయ్యము పనిచేయు ఖజానా 1 తిమోతి 5:13,14
క్రైస్తవుని ధోరణి : రోమా 12:1, 2

మనము మనకున్నదంతయూ దేవునివే. కాబట్టి మనలను మనము ఆయనకు సజీవ యాగముగా సమర్పించుకోవాలి. అలా చేసినపుడు ప్రతి పనికి ఒక క్రొత్త అర్థం ఉంటుంది. మనము సమయాన్ని కేటాయించి చేసే ప్రతి పని కూడా ఈ విధమైనదై ఉండాలి. ప్రతి కార్యక్రమము దేవుని కొరకైనదైన ఉద్దేశ్యము కలదై ఉండాలి. అయితే, నిద్రపోవుట, పనిచేయుట, భోజనము చేయుట, స్నానము చేయుట, ఇల్లు శుభ్రముగా చేయుట, ఆటలు ఆడుట, వినోదముగా నుండుట, తినుట, మాట్లాడుట ఇవన్నియు కూడా దైవసంబంధమైనవై క్రైస్తవ జీవితమును సరితూగే విధముగా ఉండాలి.

సువార్త :

యేసు తిరిగి పరలోకమునకు వెళ్ళెను. కాని ప్రపంచము ఇంకా సువార్తా చేత నింపబడలేదు. అయితే ఆ బాధ్యతను ప్రభువువారు ఆయన శిష్యులకు అప్పగించెను. అపొ: కార్యములు 1:1 యేసు ప్రారంభించిన దాని గూర్చి చెప్పుచున్నది. అయితే ఆయన ఏదైతే ప్రారంభించెనో దానిని కొనసాగింపవలసిన బాధ్యత మత్తయి 25:14-0 లో తలాంతులును గూర్చిన ఉపమానములో చెప్పబడిన మనమీద ఉన్నది. ఎందుకనగా ప్రభువు మరల తిరిగివచ్చునపుడు మన తలాంతులను ఏవిధంగా ఉపయోగించామో లెక్క చెప్పవలసియున్నది. మనము సువార్తా ప్రకటనకు కార్యకర్తలమై యున్నాము. ఈ సువార్తాను ఈ ప్రపంచముతో పంచుకోవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నది.

నిజమైన క్రైస్తవ్యం యొక్క పునరుత్పత్తి :
పాఠము 48 :
పునరుత్పత్తిని గూర్చిన సూత్రము :

కొంతమంది అన్వేషకులు, కొన్ని శతాబ్ధాలు క్రిందట భారతీయులు ఒక గుహలో విడిచిపెట్టిన మొక్కజొన్న గింజలు అరిజోనా ప్రాంతం ఒక గుహలో కనుగొన్నారు. బాగా ఆ విత్తనాలను భద్రం చేయడం వలన అవి నాటడం జరిగినది. అయితే ఏమి జరిగిందని నీవు అనుకుంటున్నావు. ఆ విత్తనాలు వలన ధాన్యము, గోధుమలు లేదా బంగాళాదుంపలు పండుతాయా ? పండకపోవచ్చు అయితే మొక్కజొన్న విత్తనాలు మొక్కజొన్ననే పండిస్తాయి. కొంతమంది 2000 సం॥ క్రితం క్రొత్త నిబంధనను కనుగొన్నారు. వారు ఆ గ్రంథాన్ని తెరిచారు, చదివారు, నమ్మి అందులో ఉన్న విషయాలకు విధేయులైనారు. ఏమి జరిగింది. కేథలిక్కులు, ప్రొటస్టెంటులు, స్పిరిటిస్ట్‌లు ఇదా దానియొక్క ఫలితం ? కాదు.

దేవుని వాక్యము హృదయంలో కట్టబడి ప్రజలయొక్క హృదయాలు క్రైస్తవులను తయారుచేసింది. వారే  ప్రభువైన

యేసుక్రీస్తు యొక్క శరీరంలో సభ్యులు. మొక్కజొన్న మొక్కజొన్ననే ఉత్పత్తి చేస్తుంది. గోధుమలు గోధుమలనే ఉత్పత్తి చేస్తాయి. క్రీస్తు విత్తనం అయిన దేవుని వాక్యము క్రైస్తవులను ఉత్పత్తి చేస్తుంది. ఆ వాక్యము క్రొత్త నిబంధన సంఘమును తప్ప మరి దేనినీ తయారుచేయదు.

పునరుత్పత్తి సూత్రము విత్తన సూత్రమే. నిజమైన క్రైస్తవాన్ని స్వచ్ఛత మరియు నిష్కాపట్యంతో పునరుత్పత్తి చేయుటకు దేవుడు క్రొత్త నిబంధనలో బయలుపరచిన విధంగా, దేవుడు క్రొత్త నిబంధనలో బోధించిన విధంగా మనము కూడా అదే విధంగా అదే వాక్యమును బోధింపవలసిన అవసరం ఉన్నది దేవుడు ప్రారంభంలో ఏదైనా వ్యాప్తి చేయాలనుకున్నాడో దానిని ప్రకటించి వ్యాప్తి చేయడమే మన లక్ష్యము.

బైబిలు దేవుని ఉపదేశముగల గ్రంథము :

దేవుడు ఒక నైపుణ్యము గల వ్యక్తి లాంటివాడు. ఎందుకంటే నైపుణ్యంగల వ్యక్తి ఒక పనిని మనసులో ఉన్న ఒక ఆలోచనతో ప్రారంభించి దానిని ఆలోచిస్తూ నిర్వహిస్తూ ఉంటాడు. కొన్ని చిత్రములు తన మనసులోనే బాగా రూపుదిద్దబడతాయి. ఈ ఆలోచలను అన్నింటిని రంగులు దిద్దుచూ ప్రతిమను అందముగా తీర్చిదిద్దుతాడు.

అతి చిన్నదైన విషయం మీద అతను దృష్టి పెడతాడు. అది పూర్తి అయిన తర్వాత దానిని మనసులో చూసి తాను అనుకున్న రీతిగా చేసినందున మనసులో తనకు తానే ఆనందపడుతూ ఉంటాడు. ఆ చిత్రము నైపుణ్యముగల కళాకారుని చేతి పనిలాగా, బైబిలు గ్రంథము కూడా దేవుని పనే. ఈ పరిశుద్ధ గ్రంథము ఏది దేవుడు తెలియజేయాలని కోరుకుంటున్నాడో దానిని బోధించి సంపూర్ణంగా దేవుని ఉద్ధేశ్యాలను బోధిస్తుంది.

2 తిమోతి 3: 16, 17 ఇలా చెప్పుచున్నది :

దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకు ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్షచేయుటకును ప్రయోజన కరమై ఉన్నది.'' మార్కు 13:31, యోహాను 12:48, 1 కొరింథీ మత్తయి 7:24-27, ప్రకటన 22:18,19 చదవండి

బైబిలు ఏ విధంగా దేవుని బోధనల గ్రంథము అయి ఉన్నదో గ్రహించండి. నీవు రక్షించబడాలి అని అనుకున్నట్లయితే ఏ విధంగా రక్షించబడాలో తెలుసుకోవడానికి గ్రంథంలోకి చూడాల్సిన అవసరం ఉన్నది. నీవు క్రైస్తవ జీవితాన్ని కొనసాగించాలంటే, ఏ విధంగా కొనసాగించాలో తెలుసుకోవాడానికి గ్రంథంలోకి చూడాలి. సంఘము ఏ విధంగా ఉండాలో తెలుసుకోవాలని నీవు అనుకుంటే గ్రంథంలోకి చూడాలి.

పునరుత్పత్తి సూత్రము బైబిలు దేవుని గ్రంథము అని స్థాఫించబడటం మీద ఆధారపడి ఉన్నది. బైబిలు గ్రంథము మన విశ్వాసము యొక్క నియమాన్ని అభ్యసించడానికి, మన అవసరాలను పూర్తిగా సరిపోయే విషయాలను అన్నింటిని తెలియజేస్తుంది.

మానవాళికైన దేవుని చిత్తము అంతా ఈ గ్రంథము ద్వారా బయలు పరచబడినది. ఇది సంపూర్ణ గ్రంథమై యున్నది.

కొన్ని మత సమూహాలు దేవుని చిత్తములో బైబిలు గ్రంథము, ఆచారము మరియు అంత్యదినములలో జరుగు విషయాలు ఉన్నాయని నమ్ముతారు. కొంతమంది మొదటి శతాబ్దంలో క్రైస్తవులు సత్యము నుండి తొలగిపోయారని, దాని నంతటిని తిరిగి పునరుద్ధరించాలని నమ్ముతారు. అనుసరించడానికి సరైన నమూనా గ్రంథంలో లేదని మనకు ఏది మంచిదని అనిపిస్తే దానిని అనుసరించడమే అని మరి కొంతమంది నమ్ముతారు.

''ఏదైనా ఒక విషయం మంచిదని నీకు అనిపిస్తే దానిని చేయడమే''

పునరుత్పత్తిని గూర్చిన సూత్రం, దేవుడు తన సంఘానికి బయలు పరచవలసిన దంతయూ తన చిత్తమంతయూ పూర్తిగా తెలియజేసాడని నమ్ముతుంది.

ఆయన చిత్తమంతయూ మనకు క్రొత్తనిబంధన గ్రంథము తెలియజేయబడింది. దేవుడు స్థాపించిన దానిని మార్పుచేయడానికి మనకు ఎలాంటి అధికారములేదు. లూకా 22:42లో ''నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక'' అని చెప్పిన ప్రభువు మాటలను మన అన్ని విషయాలలో చెప్పుచూ ఆయనను మనం అనుసరించాలి.

మూలమేమిటంటే ''బైబిలు నొద్దకు తిరిగి రండి'' లేదా ఎచ్చట బైబిలు పల్కునో అచ్చట బైబిలు పల్కును ఎచ్చట బైబిలు మౌనియగునో అచ్చట బైబిలు మౌని యగును. కాబట్టి మనం క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించాలంటే యేసు చేసినట్లుగా మనం కూడా చేయడానికి బైబిలు నొద్దకు రావాలి.

బైబిలు క్రైస్తవ్యాన్ని పునరుద్దరించడం సాధ్యమే :

మత ప్రపంచం చుట్టూ ఉన్న కొంత గందరగోళం "క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించడం జరిగే పనికాదు" అని అనిపిస్తుంది. ప్రతివాడు తనకు యిష్టమైన మత శాఖను తన కిష్టమైన నమ్మకము, ఆచారములతో అనుసరిస్తున్నారు. ఇలాంటి వారిని అందరిని మార్చడం కష్టమే అని వారు అనుకుంటున్నారు.

కానీ ఒకటి ఆలోచించండి ప్రతీ వాడు ఎవరైనా సరే, విశ్వాసాన్ని అంగీకరిస్తూ , అపోస్తలులు బోధించినది. బోధిస్తూ చేయుచూ, మొదటి శతాబ్ధపు అపోస్తలులు, క్రైస్తవులు చేసినట్లుగా చేయడానికి, క్రొత్త నిబంధన క్రైస్తవుడుగా అవ్వగలడు. బైబిలు బోధించని లేదా బైబిలులో చెప్పబడని ఏ విషయాన్ని కూడా మనము అంగీకరించవలసిన అవసరంలేదు. మనము కలిగి ఉండాల్సిన దేమంటే "తెరువబడిన హృదయము, తెరువబడిన గ్రంథము మరియు మంచి మనస్సు" సత్యమేమంటే క్రీస్తు యొక్క సంఘాన్ని ఈనాడు మనము పునరుద్ధరించగలము. క్రీస్తు మాదిరి కలిగిన జీవితాలు జీవించడము అనేది నిజమైన సవాలు.

గమనిక : క్రొత్త నిబంధన క్రైస్తవాన్ని పునరుద్దరించడంలో మూడు లక్ష్యాలతో కూడిన ఉద్దేశ్యంకలదు. మన జీవితంలో క్రీస్తు జీవితాన్ని పునరుద్ధరించాలి. సంఘమును యేసు ఏ విధంగా ఉండాలని ఆయన ఉద్దేశించాడో ఆ విధంగా ఉండేలా రూపు దిద్దడం, యేసుకై శిష్యులను చేయడం ద్వారా మనంతట మనము పునరుత్పత్తి చేయడం.

కేవలం ఒక క్రైస్తవుడిగా ఉండాలంటే :

పాఠము 49 :

దేవుడు బైబిలు గ్రంథానికి గ్రంథకర్త కాడు అనే గందరగోళంలో నేటి మత ప్రపంచం ఉన్నది. యేసుక్రీస్తు ప్రభువు వచ్చి ఆయనను చేరడానికి అవసరమైన మార్గాన్ని చూపారు. అయితే ఆ మార్గము శాంతి, ఐక్యత ప్రేమతో కూడినది. ప్రభువు మార్గానికి దూరముగా ఉన్నప్పుడు కలవరము ఏర్పడే అవకాశం ఉన్నది. ఆచారములు, విభజనలు,మత శాఖలు, మానవబోధలు ఇవన్నీ ప్రభువు మార్గాన్ని కప్పివేయగలవు. కొంతమంది "నేను కేథలిక్కు" లేదా "నేను ప్రొటెస్టెంటును" లేదా "నేను పెంతుకోస్తుకు సంబంధించినవాడను" అని ఎలా చెప్పుకుంటున్నారు. ఇదేనా బైబిలులో ఉన్న మార్గము ? ఎంత మాత్రము కాదు. ఇలా జరగడానికి కారణం ఏమిటి ? దీని అంతటి ద్వారా దేవుడు ఆనందపడుతున్నాడా ? క్రీస్తు నామమును తప్ప మరి దేనిని ఉ పయోగించకుండా క్రైస్తవునిగా ఉండలేరా ?

ఈ కలవరము మరియు కలగూరగంప అనేకమందిని నిరుత్సాహపరుస్తుంది. మరొక మార్గంలో మోసం, వేషధారణ, మరియు దోపిడీ మతం పేరుతో జరుగుచున్నది. మరొక ప్రక్కక్రీస్తు, దేవునికి దూరంగా త్రోయబడకుండా కాపాడబడటం జరుగుచున్నది. సృష్టికర్త మంచితనానికి, గొప్పతనానికి దూరంగా వినబడే ఒక అరుపుగా మతం ఉన్నది అని కొంతమంది అంటున్నారు. అలాంటి వారిని యేసు ఇలా అంటున్నారు.

"ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వీకుడను, దీన మనస్సు కలవాడను. కనుక మీమీద నాకాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి, అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును.," మత్తయి 11:28, 29

తండ్రీ నీకు కృతజ్ఞతలు, యేసు ఇంకా ప్రతీ ఒక్కరినీ ఆయన యొద్దకు రమ్మని ఆహ్వానిస్తున్నారు. ఆ భారము అనేది మనుష్యులచేత మత సంబంధంగా వంకర మార్గంలో నడుపబడటం, ఉద్దేశము లేకుండా తారుమారు జీవితం కలిగి ఉండుట. యేసు అందరినీ ఆయన యొద్దకు ఆహ్వానిస్తున్నారు. దేవుని సలహాను పాటించు. మత సంబంధమైన పనిలో గాని మత శాఖలోగాని పాలు పంచుకోమని యేసు ఎవరినీ పిలువలేదు. ప్రయాసపడి భారము మోయువానిని ప్రభువు పిలిచారు.

ముఖ్యమైన సూత్రము ఏమిటంటే, యేసు వైపు చూడటం, ఆయన చెప్పినది చేయడం, అపోస్తలులు, మొదటి శతాబ్దపు క్రైస్తవులు అనుసరించినవి అనుసరించడం. (వారు చేసిన మంచిపనులు మాత్రమే) వాటిని మనము ఉదాహరణలుగా తీసుకుంటే, ఈనాటి మనుష్యుల కంటే దేవుని వాస్తవమైన ప్రణాళికను, కనుగొనగలము. అపోస్తలుల కార్యముల గ్రంథము క్రైస్తవ్యము యొక్క ప్రారంభ చరిత్రను తెలియజేస్తుంది.

"వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా,మేమేమి చేతుమని పేతురును కడమ అపోస్తలులను అడుగగా పేతురు మీరు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము

పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి." అ. కార్యములు 2:37-41

ప్రభువు యొక్క మరణము, పునరుత్థానము తర్వాత జరిగిన మొదటి సువార్త ప్రకటన. యెరూషలేములో వేలాదిమంది యూదులు కూడుకునే వారు. యేసు వాగ్దానము చేసిన రీతిగా సువార్త ప్రకటన ప్రారంభించడానికి పరిశుద్ధాత్మను పంపించారు. అయితే 3000 మంది చేర్చబడిన విషయం మనము చూశాము. బైబిలు ఏమని చెప్పుచున్నదంటే "వారు చేర్చబడిరి". ఇప్పుడు మనము అడుగవచ్చు ఏ మత శాఖకు వారు చేర్చబడిరి ? బైబిలులో ఏ సమాధానము ఇవ్వబడింది.

అదే లేఖనములో "వారు అపొస్తలుల బోధయందునూ, సహవాస మందునూ, రొట్టె విరుచుట యందునూ ప్రార్థనచేయుట యందునూ ఎడతెగక యుండిరి. మరియు వారేక మనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు దేవుని స్తుతించుచూ, ప్రజలందరి వలన దయపొందినవారై ఆనందముతోనూ నిష్కపటమైన హృదయముతోనూ ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను."

అపో॥ కార్య 2:42-47

నీ యంతటనీవు ప్రశ్నించుకొనుము ? ఈ ప్రజలు ఎవరు ? ఏ మత శాఖకు వారు చేర్చబడ్డారు ?

సమరయలో ఉన్న ప్రజలకు ఫిలిప్పు యేసును బోధించాడు. అనేకులు, "నమ్మి పురుషులును, స్త్రీలును బాప్తిస్మము పొందిరి" అపో॥కా 8:5-13. ఐతియొపీయునికి కూడా ఫిలిప్పు సువార్త ప్రకటించాడు. అతను నమ్మి, బాప్తిస్మము పొంది సంతోషించుచూ తన త్రోవను వెళ్ళెను. అపో॥కా 8:26-39. అదే విషయం పౌలు (అపో॥కా 9:1-9 మరియు 22:1-16) లూదియ (అపో॥కా 16:11-15) చెరసాల నాయకుడు (అపో॥కా 16:25-34) ఇంకనూ క్రొత్త నిబంధనలో అనేకుల విషయంలో జరిగినది. ఈ సంఘటనలు అన్నింటిలో ప్రజలు ఏమి అయ్యారు ?

జవాబు చాలా విశదమైనది. మొదట, ఆ సమయంలో అనేక సంఘాలు లేవు. ఆ రోజులలో ఎవరూ కేథలిక్కు, బాప్టిస్టు, మార్మోన్లు. మరి ఏదీ అవ్వలేదు. మత శాఖలు అనునవి మానవ పద్ధతులు, విభజనలు. మానవుని రక్షించుటకు దేవుని పథకంలో ఇవన్నీ భాగము కాదు. విని, విశ్వసించి, అంగీకరించి పువార్తకు లోబడిన ప్రజలు యేసుకు శిష్యులు లేదా క్రైస్తవులు అయినారు. మరేమి కాదు. అపో॥ కార్యములు 11:26 మొట్టమొదట అంతియోకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి" యేసు నామమును వారు ధరించుకున్నారు.

వారందరు క్రైస్తవులు అయ్యారు. వారి రక్షకునికి ఘనత తెచ్చి పెట్టని మరే నామమును వారు కలిగియుండుటకు వారు ఇష్టపడలేదు. ఒకసారి ఆ విధంగా జరగడానికి ప్రయత్నించినపుడు పౌలు వారిని బహిరంగముగా బలముగా ఖండించినాడు. అలా జరిగినపుడు పరిస్థితులను మనం పరిశీలించుదాము.

"సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనసుతోను ఏక తాత్పర్యముతోనూ, మీరు సన్నద్ధులై యుండవలెననియు మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట మిమ్మును వేడుకొనుచున్నాను. నా సహోదరులారా, మాలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె ఇంటివారి వలన నాకు తెలియవచ్చెను. మీలో ఒకడు నేను పౌలు వాడను, ఒకడు నేను అపొల్లో వాడను, మరియొకడు నేను కేఫావాడను. ఇంకొకడు -నేను క్రీస్తువాడనని చెప్పుకొను చున్నారని నా తాత్పర్యము. క్రీస్తు విభజింపబడి యున్నాడా ? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా ? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా ?" 1 కొరింథీ 1:10-13

మనుష్యులు ఈ రోజులలో చెప్పే సమాధానము బహు విచిత్రమైనది. నేను లూథరన్‌ను, నేనుకెల్వినిస్ట్‌ను, నేను మెన్నోనైట్‌ను, నేనే ...... ఇలా చెప్పుట వలన దేవుడు ఆనందిస్తున్నాడా ? ఎందుకు మనం ఆయన నామము తప్ప మరే నామము పెట్టుకోకుండా క్రైస్తవులుగా ఉండలేమా ?

క్రీస్తు స్థాపించిన సంఘము మత శాఖ, మత విభజన కాదు. మరే శాఖలోనూ, మరే దానిలోనూ మనము భాగమై ఉండకూడదు. దానిని ప్రోత్సహించకూడదు. మరొక శాఖగా వేరుగా కాకుండా, క్రైస్తవులుగా దేవుని ఆరాధించుటకు, క్షేమాభివృద్ధికై పనిచేయుటకై మనము కూడుకొనవచ్చును.

ప్రస్తుత రోజులలో మనం ఉండే సంఘము యేసు స్థాపించినదై యుండవలెను. మరొక నూతన శాఖయై ఉండకూడదు. కానీ పునరుత్పత్తికై దేవుని యొక్క వాస్తవమైన ప్రణాళిక అయిఉన్నది. ఈ వాస్తవాలు పరిగణనలోకి తీసుకోండి :

ఆయన కోరుకున్నట్టుగా సంఘమును స్థాపించాడు. (మత్తయి 16:18-19 మరియు అపో॥కా 2:42)

క్రొత్త నిబంధన సంఘము యేసు కోరుకున్నది.

(మనము సంఘము అంటే ప్రజలని, ప్రజలు అసంపూర్ణులని అనుకుంటాము. మనం చేయుపని కొనసాగింపుతో కూడినది. అసంపూర్ణులైన ప్రజలను సంపూర్ణులుగా చేయడమే సంఘము యొక్క పని) ఆయన కట్టినది మరొకరు మార్పు చేయాలని యేసు కోరుకోలేదు. (గలతీ 1:6-9, అపో॥కా 20:29-31, 1 తిమోతి 4:1-2, 2 తిమోతి 4:2-4)

ఈ రోజు సంఘము మరొక నూతనశాఖగా ఉండకూడదు గానీ పెంతుకోస్తు దినమున క్రీస్తు చేత స్థాపించబడినదై, దేవుని నమూనాయై ఉండవలెను. అపో॥కా 2వ అధ్యాయం రక్షింపబడిన ప్రజలగూర్చి తెలియజేయుచున్నది. ఈ సత్యము ఆధారమై యున్నది. వారిని యేసుక్రీస్తు సువార్త రక్షించినది. ఆ సువార్తకు లోబడినవారే సంఘమునకు చేర్చబడ్డారు. వారే క్రీస్తునందు రక్షింపబడిన ప్రజలు ఎవడైనా సువార్త ప్రకటిస్తే నూతనంగా సంఘమును ప్రారంభిస్తున్నట్లు కాదు గానీ ఆదిమ సంఘానికి ప్రజలను చేర్చుచున్నాడని అర్థం. సంఘము గూర్చి అతి సులువైన నిర్వచనం "క్రీస్తు నందున్న ప్రజలు".

క్రైస్తవులుగా ఆరంభ క్రైస్తవుల వలె అపోస్తలుల దినమందు వారు ఉన్నట్లుగా మనము కూడా ఉండుటకు మానవ నామములు, మత శాఖలను ఖండించుట, విడిచిపెట్టుట సులభమే. క్రొత్త నిబంధనలో వ్రాయబడినట్లుగా క్రైస్తవాన్ని అనుసరించుటకు బైబిలును చదువుటకు, అధ్యయనం చేయుటకు, అభ్యసించుటకు ప్రతీ ఒక్కరికీ హక్కు ఉన్నది. కొన్ని మతశాఖలు ఈ విషయమై అందరికీ హక్కులేదని చెప్పారు. బెరయలో ఉన్న క్రైస్తవులు. పౌలు సేలయు చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి. (అపో॥ కార్యములు 17:11) మనము అదే చేయాలి. లేఖనములతో చెప్పిన బోధ, ప్రతీది ఆలాగు ఉన్నదో లేదో మనము పరిశీలన చేయాలి. అనేక స్థాపిత మతములు, స్థాపిత మతశాఖలలో ఇది చాలా కష్టతరమైన విషయంగా మారినది. క్రీస్తు చెరపట్టబడిన, బంధింపబడిన రాత్రి ఆయన చేసిన ప్రార్థనను మనము గౌరవించెదము.

"మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నా యందు నీవును నీ యందు నేనును ఉన్న లాగున, వారును, మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు. వారి వాక్యము వలన నా యందు విశ్వాసముంచు వారందరును ఏకమై ఉండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను." యోహాను 17:20-21

ఈ విషయంలో యేసుకు లోబడుటకు మన జీవితాలను అంకితం చేసుకోవాలి.

ఒక ముఖ్య గమనిక : ఏదో పేరుకే మనలను మనం క్రైస్తవులుగా పిలుచుకోవడం కాదు గాని మాటలోనూ, క్రియలోనూ, క్రీస్తు అనుచరుడిగా నిజాయితీ కలిగి జీవించాలి. క్రీస్తు నామమును ధరించుకొంటే క్రీస్తు యొక్క ఉన్నత జీవితం మన జీవితాలలో కలిగి ఉంటాము. క్రీస్తు నామము ధరించుకొని, క్రీస్తువలె నడవకపోవడం ఎంత దౌర్భాగ్యకరం !

మన రక్షణ కొరకైన దేవుని ప్రణాళిక

పాఠము 49 :

"హా యానంద సుదినము - నా యేసున్ నమ్ము దినము
ప్రయాసమెల్ల బోయిన - దయా రక్షణ దినము"
భాగ్యమౌ దినము - ప్రభున్ గైకొన్న దినము
భక్తి ప్రార్థనా లేసుడు - ప్రఖ్యాతి నాకు నేర్పిన
భాగ్యమౌ దినము - ప్రభున్ గైకొన్న దినము"

పుట్టిన రోజులు, వివాహ వేడుకలు, తల్లుల దినము, తండ్రుల దినము ఇవన్నీ ముఖ్య దినములు అయినప్పటికీ క్రీస్తును పొందుమని, దేవుని కుటుంబంలో నీవు జన్మించిన దినమే అతి ముఖ్యమైన దినము. క్రీస్తు కొరకు నీవు చేసుకొన్న తీర్మానమును క్రొత్తగా జన్మించిన దినమును నీవు జ్ఞాపకం చేసుకోవాలి. క్రీస్తు నందు నీవు పొందుకున్న రక్షణను నీవుజ్ఞాపకము చేసుకొని, ఆ శుభవార్తను నీవు ఇతరులతో పంచుకోవాలి. నీవు తీసుకున్న నిర్ణయం వారు తీసుకొనుటలో నీవు వారికి సహాయం చేయాలి. క్రీస్తు నందు నీవు రక్షింపబడుటకు అనుసరించిన మెట్లు ఒకసారి జ్ఞాపకం చేసుకో.

మొదట ఏమి జరిగినది ?

చాలా మంది క్రీస్తును గూర్చిన అవసరంలేదని వారు భావిస్తారు. ఎందుచేతనంటే వారు నశించిపోయారని విషయం

వారికి తెలియదు. నీకు ఏమి జరిగినది. ఒక ప్రసంగం విని యుండవచ్చు; నీ స్నేహితుడు ఆ విషయం నీతో పంచుకొని యుండవచ్చు. ఒక కరపత్రిక నీవు చదివియుండవచ్చు. ఏదో ఒక విధంగా "అందరూ పాపము చేసి దేవుడ నుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23)

అనేక సంవత్సరాల క్రితం యెషయా ఇలా చెప్పాడు : "మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను. గనుక ఆయన ఆలకింపకున్నాడు" యెషయా 59:2 మన పాపము మనలను దేవుని నుండి వేరు చేయును. "పాపము వలన వచ్చు జీతము, మరణము"

రోమా 6:23లో చెప్పినది ఆత్మీయ మరణం అంటే నశించిన వారు దేవుని నుండి వేరై పోవడము. అయితే నేను చేసిన మంచి పనులు గూర్చి ఏమిటి ? నేను అంత చెడ్డ వ్యక్తిని కాదు గదా !

"మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయ పడవీలు లేదు. ఎఫెసీ 2:8-9

నా పాపము చాలా చిన్నది అని నీవనుకొనవచ్చును యాకోబు 2:10 చదువుము.

"ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన యెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును" నిన్ను ఒప్పించుటకు ఈ లేఖనాలు చాలును అయినా గర్వము, స్వార్థము అనునవి రక్షణ పొందుటకు చాలా భయంకరమైన ఆటంకములై యున్నవి. ఎవడైతే నేను పాపిని, నశించిపోయాను అనుకొనడో అట్టివాడు రక్షింపబడలేడు. పాపికి రక్షణ కర్త అయిన క్రీస్తు అవసరం. ఎంత ఉన్నదో మనము గ్రహించగలము.

ఈ రక్షకుడు ఎవరు అని నీవు అడగవచ్చు ?

పౌలు చెప్పాడు "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము" రోమా 6:23.

నీవు మరింతగా తెలుసుకోవాలనుకుంటావు కాబట్టి నీవు మరింతగా చదవవలసిన అవసరం ఉన్నది దేవుడు మానవ రూపియై ప్రభువైన యేసు అనేక మారులు శోధింపబడ్డాడు కానీ పాపము చేయలేదు 1 పేతురు 2:21-25. ఆయన దైవత్వాన్ని నిరూపించుటకు అనేక సూచకక్రియలను, అద్భుతములను చేసెను. (యోహాను 20:30-31) నీ పాపముల కొరకై దేవునికి ఒక బలిగా ఆయన తన్ను తాను అప్పగించుకున్నాడు. హెబ్రి 10:10-14. ఆఖరిగా ఆయన దేవుని కుమారునిగా నిరూపించుకొనుచూ, మరణం నుండి మరలా తిరిగి లేచెను. (రోమా 1:4-5 । 1 కొరింథీ 15:1) ఒక అద్భుతమైన విషయం ఏమిటంటే యేసు మన కొరకు చనిపోయిన విషయం "సువార్త" అనగా మంచి శుభవార్త.

యేసు మాత్రమే మన రక్షణకు నిరీక్షణ అయిఉన్నాడు అని నీవు గుర్తించావు :

సిలువమీద ఆయన మరణం, తప్ప మానవులను స్వతంత్రులను చేయడానికి, పాపముల నుండి విడుదల చేయుటకు, మరొకమార్గము ఏదియూ లేదు. యోహాను 14:6 లో యేసు ప్రకటించాడు. "నేనే మార్గము, నేఏ సత్యము, నేనే జీవము" "నా ద్వారా తప్ప ఎవడును తండ్రి యొద్దకు చేరడు". దేవుని చేరుటకు మనకు ఉన్న ఒకే ఒక మార్గము-యేసుక్రీస్తు ప్రభువు.

"మరి ఎవనివలనను రక్షణ కలుగదు. ఈ నామమునే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో యియ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను. అపో॥కా 4:12

మనము మహమ్మద్ వలన గాని బుద్ధుని ద్వారా గాని, యూదా మతం ద్వారా గాని మరేమతము వలన మనము రక్షింపబడలేదు. ఈ విధానాన్ని మనము ఇష్టము వచ్చినట్టుగా గాని మనకు అనుకూలముగాగాని మార్చుటకు అవకాశము లేనే లేదు. కేవలం మన ప్రభువైన క్రీస్తుమాత్రమే మన రక్షణకు అవసరమయిన షరతులు నియమించగలడు. ఎందుకంటే ఆయనే మన రక్షకుడు మరియు మన రక్షణకు మూల్యమును చెల్లించాడు. కాబట్టి ఈయన తప్ప మనకు మరొక మార్గము లేదు.

నిన్ను రక్షించగల శక్తి అధికారం ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు ఎదుటమనలను మనము తగ్గించుకొని, ఆయన పాదములయొద్ద సాగిలపడుటకు మన జీవితాలను అంకితం చేసుకోవాలి.

"కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును. రోమా (10:17) నీకు ఖచ్చితముగా రక్షకుడు అవసరం వాక్యము వినుట ద్వారా నీవు ఆయనను కనుగొన్నావు.

యేసు భూమి మీదకు వచ్చి సంపూర్ణమైన జీవితాన్ని జీవించి, మన పాపముల విషయంలో తానే చనిపోయి మూడవ

దినమున తిరిగి లేచి దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడై యున్నాడు. అను శుభవార్తను నీవు విని విశ్వసించి యున్నావు.

నీ విశ్వాసము నిన్ను మారు మనస్సుకు నడిపించును. లూకా 13:3

మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరు అలాగే నశింతురు. మారు మనస్సు పొందుట, అలాగే నశించుట రెండూ మనము ఎన్నిక చేసుకోవలసిన ఎంపికయే. అపో॥కా 17:30 చెప్పుచున్నది.

" ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను అందరును మారు మనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు"

అందరును అంటే ప్రజలందరునూ నీవు, నేను కూడా మారుమనస్సు పొందవలెనని దేవుడు ఆజ్ఞాపించుచున్నాడు. దేని నిమిత్తం మారుమనస్సు పొందాలి. మన పాపముల విషయంలో మారు మనస్సు పొందాలి. మనము ఆయన వైపు తిరుగవలెనని ఆయన కోరిక కలిగియున్నాడు. (2 పేతురు 3:9) ఈ లాగు చెప్పుచున్నది.

"కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు."

పాపము చేసినందులకు నీవు క్షమాపణ కొరకు క్షమాపణ చెప్పనవసరంలేదు. 2 కొరింథీ 7:10 ఈలాగు చెప్పుచున్నది. "దైవ చిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారు మనస్సున కలుగజేయును. ఈ మారు మనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోక సంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును." హృదయము, మనసులో మార్పునే మారు మనస్సు అంటారు. నీకు ఇష్టమైన మార్గములో నీవు ప్రయాణించుట మానివేసి దేవుని కిష్టమైన మార్గములో నడుచుటయే. ఎందుకంటే నీవు ఆయనను పూర్ణబలముతో సేవించుటకు నిర్ణయించుకున్నావు.

మత్తయి 22:37లో యేసు చెప్పెను.

నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోనూ, నీ పూర్ణమనస్సుతోనూ నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే" రోమా 2:4 చెప్పుచున్నది.

"దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నది" ఆయన మనపట్ల మంచివాడు కాబట్టి మనమాయనను అన్ని విషయాలలో సంతోషపెట్ట బద్ధులమై యున్నాము.

ఆయన మనమీద ఉన్న ప్రేమతో ఎంతో ఆయన కుమారుడు ప్రాణము కొరకు త్యాగముచేసి యున్నాడు. 1 యోహాను 4:17

ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము"

దేవుని ప్రేమకై నీవు నీ పాపములు అవిధేయత విడిచిపెట్టి యేసును అనుసరించడానికి ఆయనకు లోబడటానికి మనలను మనమే నిర్ణయించుకోవాలి.

నన్ను వెంబడింప గోరువాడు తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువ ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను. (మార్కు 8:34)

యేసును నీవు ఒప్పుకున్నావు :

మత్తయి 10:32-33 యేసు చెప్పెను. "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల ఎదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును ఎరుగనందును."

యేసుక్రీస్తు దేవుని కుమారుడు అని ఒప్పుకోవడానికి మనుష్యుల ఎదుట నీవు సిగ్గుపడన్కరలేదు. పేతురు మత్తయి 16:16-17 లో చేసినట్టుగా నీవు చేశావు అంతే.

అందుకు సీమోను పేతురు- నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను.

అపో॥కా 8:36-37 ఒక మనుష్యుడు ఇలా ప్రశ్నించాడు. "ఇదిగో నీళ్ళు, బాప్తిస్మ మిచ్చుటకు ఆటంకమేమని అడిగాడు?" 37 వ వచనంలో నీవు పూర్ణ హృదయంతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానియు ఉత్తరమిచ్చెను" అది నిజమైన ఒప్పుకోలు.

అయితే ఇంకనూ విశ్వసించాల్సిన విషయం ఏమిటంటే. యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకోవడం కాదుగాని ఆయనను ప్రభువుగా అంగీకరించాలి.

"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీహృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు." అ॥పో॥ 10:09

ఆయనను నీవు నీ నాయకునిగా, యజమానిగా, చక్రవర్తిగా, అధిపతిగా, నీ జీవితం అంతటమీద అధికారిగా ప్రతిష్ఠించుకోవాలి.

నీ పాపక్షమాపణ నిమిత్తం నీవు యేసుక్రీస్తు లోనికి బాప్తిస్మం పొందియున్నావు :

అ॥పో॥కా 2:38. "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు"

అననియ సౌలుతో చెప్పినట్లుగా కొందరు నీతో చెప్పి యుండవచ్చు.

"గనుక నీవు తడవు చేయుట ఎందుకు ? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుమని చెప్పెను."

నీ పాపములు కడిగి వేసుకొనుటకు నీవు బాప్తిస్మము పొందియున్నావు. ప్రభువు నామమున పిలుచుట అంటే ఆయనకై క్రియలు చేయుట. యేసును ఎందునిమిత్తం పిలుచుచున్నావు? నిన్ను రక్షించుటకు (నీపాపములు కడిగి వేసుకొనుట కొరకు)

నీవు బాప్తిస్మం పొందినందున రక్షింపబడ్డావు. 1 పేతురు 3:21

దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది. (ఎనిమిది మంది నీటి ద్వారా రక్షింపబడుట) శరీర మాలిన్యము తీసివేయుట కాదు యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే"

పేతురుగారు ప్రకారం బాప్తిస్మం అంటే భౌతిక శరీరంను శుద్ధిచేసుకోవడం కాదుగాని, నిర్మలమైన మనస్సాక్షి కొరకైనది. దేవునికి నిర్మలమైన మనస్సాక్షి నిమిత్తం చేయుప్రార్థన ఇదే.

నీపాపముల నుండి నిన్ను ఏమి రక్షించినది ? యేసుయొక్క రక్తమే. ఎప్పుడు నిన్ను యేసు రక్తము రక్షించినది ? ఎప్పుడైతే నీవు రక్షింపబడ్డావో అప్పుడే ఆ రక్తము నిన్ను కడిగింది. ఆ కడిగే శక్తి దేనికి ఉన్నది. యేసు యొక్క రక్తము మాత్రమే ఆ శక్తి కలిగి ఉన్నది. ఆయన సిలువ మరణానికి విలువ నిచ్చినది ఆయన పునరుత్థానమే. విశ్వసించి బాప్తిస్మం పొందడం వలన క్రీస్తు మరణము, సమాధి, పునరుత్థానముతో మనము పాలుపంపులు పంచుకొనుచున్నాము.

ఆయన మరణములోకి బాప్తిస్మము పొందడం వలన ఆయన పునరుత్థానములో ఐక్యముగలవారమై యుంటాము. (రోమా 6:3-5) ఆ బాప్తిస్మము ద్వారా నీవు రక్షింపబడ్డావు.

"కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు అయనతో ఐక్యము కలవారమైన యెడల, ఆయన పునరుత్థానముయొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాప శరీరము నిరర్థకమగునట్లు మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడునని యెరుగుదుము" రోమా 6:4-7

రక్షణ (పాపములకు క్షమాపణ) అనునది మనము, మన మనస్సాక్షి దేవునితో క్రీస్తు నందు ఐక్యమైనప్పుడు అనుగ్రహించబడేది. మనము బాప్తిస్మము పొందినపుడు మనము అలా చేస్తాము. బాప్తిస్మము అనునది సిలువ మీద క్రీస్తు మరణాన్ని బట్టి విశ్వాసంతో దేవుని రక్షించమని కోరే ఒక అరుపు. నీ జీవితాన్ని ఆయనకు సమర్పించుకున్నావు. నీ విశ్వాసం ద్వారా నీవు రక్షించబడ్డావు.

యేసు చెప్పెను "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" మార్కు 16:16 "ప్రభువా నేను నా రక్షణ విషయంలో నిన్ను విశ్వసిస్తున్నాను. పాపము విషయంలో, లోకము విషయంలో నన్ను నేను చంపుకొని బాప్తిస్మములో నీతో ఐక్యమగుచున్నాను.

నీ నూతన జీవితంలో ప్రారంభ ప్రార్థన యిదే. నీవు బాప్తిస్మం పొందినపుడు దేవుడు నీ జీవితంలో ప్రభావితం చూపే

కొన్ని గొప్ప మార్పులు పరిగణనలోకి తీసుకొనుము :

నీవు రక్షించబడ్డావు -మార్కు 16:16

నీవు మరలా జన్మించావు- యోహాను 3:5

క్రీస్తుతో కూడా నీవు మరణించి, సమాధి చేయబడి పునరుత్థానములో ఆయనతో ఐక్యమైనావు. రోమా 6:4-6 మరియు కొలస్సీ 2:12

క్రీస్తును ధరించుకొనియున్నావు గలతి 3:27

నీవు నూతన సృష్టిగా చేయబడ్డావు -రోమా 6:4

క్రీస్తు నీ పాపములు కడిగివేసాడు. అది సముద్రతీరంలోనా ? జలకములాడే నీటిలోనా ? నదిలోనా ? అది ఎక్కడ అనేది ప్రాముఖ్యంకాదు.

ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే యేసు ఆయన రక్తము ద్వారా నిన్ను కడుగుట. ఆయన పౌలు యొక్క పాపములు ఏ రీతిగా కడిగాడో అదే రీతిగా మన పాపములు కడుగుతాడు అపొ॥కా 22:16

"గనుక నీవు తడవుచేయుట ఎందుకు ? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంంది నీ పాపములను కడిగి వేసికొనుమని చెప్పెను."

అప్పుడు నీ నూతన జీవితం ప్రారంభించబడింది.(రోమా 6:4)

కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" అయితే ప్రస్తుతము ఏమిజరుగుచున్నది ?

నీవు వెలుగులో నడచుచున్నావు (1యోహాను 1:7) నీవు మరింత నేర్చుకోవాలనుకుంటున్నావు (1 పేతురు 2:2) వాక్యము ద్వారా విశ్వాసమందు ఎదుగుచూ పోషింపబడుచున్నావు. (హెబ్రి 5:12-14) విశ్వాసమందు పాలివారైన నీ సహోదరులతో నీవు సహవాసము కలిగి ఉంటున్నావు,.(హెబ్రి 10:24-25) నీవు నీ స్నేహితులతో, బంధువులతో ఈ సువార్త సత్యాన్ని పంచుకుంటున్నావు. మరణము వరకు నీవు నమ్మకముగా ఉండవలెను.

ప్రకటన 2:10 "మరణము వరకు నమ్మకముగా ఉండుము నేను నీకు జీవ కిరీటమిచ్చెదను"

కొలస్సీ 1:21-23 :

"మరియు గత కాలమందు దేవునికి దూరస్థులను, మీ దుష్క్రియల వలన మీ మనస్సులో విరోధ భావము గలవారునై యుండిన మిమ్మును కూడ తన సన్నిధిని పరిశుద్ధులుగాను, నిర్దోషులుగాను నిరపరాధులుగాను సిలువ బెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణము వలన ఇప్పుడు మిమ్మును సమాధాన పరచెను. పునాది మీద కట్టబడినవారై, స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్తవలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోక విశ్వాసమందు నిలిచియుండిన యెడల ఇది మీకు కలుగును. పౌలగు నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని."

నీ కుటుంబమునకు సువార్త ప్రకటించు :

పాఠము-50

మార్కు 16:15 లో ప్రభువు ఆజ్ఞాపించెను.

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి" -ఈ వాక్యము మనము చదివాము. వాటికి మనము లోబడ్డాము, లోకమునుచూచుటకు కళ్ళు తెరిచాము. ముందు మనము లోకములో ఎవరిని చూస్తాము మన కుటుంబమును చాలామంది, సువార్త ప్రకటించుటకు అతి కష్టమైన స్థలము కుటుంబమే అని చెప్తారు. కానీ ఎందుకు అలా సువార్త ప్రకటించుటకు అదే సులువైన, మంచి, అవకాశము ఉన్న స్థలము. ఆ విశ్వాసుల కుటుంబంలో నుండి యేసు వచ్చెను. ఆయినా ఆయన సహోదరులు మార్పు చెందారు. యాకోబు మరియు యూదా ఆలస్యం చేసినా వారు యేసు అనుచరులైనారు. యేసు ఆయన సొంత కుటుంబాన్ని జయించారు.

ప్రభువు నందు ప్రియ సహోదరుడా, సహోదరి నీ కుటుంబానికి, సువార్త ప్రకటించు. ఆలోచించు ? ఎలా ఇది సాధ్యమని?

యేసు నీ కుటుంబంలో సభ్యుడైతే ఎలాటు రక్షించగలడో అలాగే నీవు రక్షించగలవు. నీ కుటుంబంలో యేసు లాంటి బాధ్యత గల వారెవరు ? సువార్తను నీ కుటుంబానికి బోధించడానికి, యేసు వలె నీవు ఉండుట ఎంతో అవసరము. నీ ద్వారా నీ కుటుంబము క్రీస్తుకి చేరువగా ఆయనను కలిగి జీవించనిమ్ము. ఇంతకన్నా ఎక్కువ ఎవరూ ఏమి చేయలేరు.

సువార్తను గూర్చి యేసు చెప్పిన ప్రతీ విషయం మన కుటుంబాలకు చెందుతుంది. అది మన గృహమునకు చాలా దగ్గరగా సమీపంగా ఉంటుంది. ఒక వేళ నీవు ఇలా లేకపోతే నీ క్రైస్తవ్యాన్ని, సంఘాన్ని ఒకసారి తిరిగి ఊహించుకో.
నీకుటుంబానికి దూరముగా ఉండక, సమీపంగా ఉండు.

సువార్త ప్రకటన మనలను లోకానికి దగ్గర చేస్తుంది. లోకమునుండి వేరుచేయదు. యేసు ప్రాముఖ్యంగా సంఘము విషయంలో ఉపయోగించిన గుర్తులు ఉప్పు, వెలుగు, పులిసిన పిండి. ఇవన్నీ లోకముతో సంబంధము ఏర్పరచుకొనుటకే. ఎందుకు ఈ గుర్తులు ఎందుకు ఈ మూడు సాధారణమైనవి. ఎందుకంటే ప్రతీదీ కలిసిపోయి, లోపలికి చొచ్చుకుపోయేవే. ఉప్పు కరిగిపోయి మంచి రుచి యిస్తుంది. వెలుగు కలిసి పోవడం వలన మరలా క్రొత్త వెలుగు ఇస్తుంది. పులిసిన పిండి కలిసిపోయి శక్తినిస్తుంది.

పుల్లని పిండి : మత్తయి 13:33

వంట గదిలో ఒక అరలో ఉండే పుల్లని పిండి వలె మనము ఉండలేము. పుల్లని పిండి రొట్టెలోకి చొచ్చుకొని పోతుంది. రొట్టెలో చొచ్చుకుని పోయి, కలసిపోయిన తర్వాత దానికి సొంతంగా ఒక రూపు ఉండదు. ఫలితం ఏమి ఉంటే ఒక రుచికరమైన రొట్టె తయారగుతుంది. బేకరిలో అప్పుడే రొట్టెలు తయారుచేసి బయటకు తీసేటప్పుడు, ఆ మార్గములో మనం వెళ్ళినప్పుడు, ఖచ్చితంగా ఆ వాసనకు మనం వెళ్ళి రొట్టెను కొనుక్కొని తినాలి అని ఆశపడతాము. ఇదే విధంగా క్రైస్తవుడు కూడా యేసుక్రీస్తు యొక్క సహవాసంలో కుటుంబంలో కలిసిపోవాలి.

ఉప్పువలె ఉండుట : మత్తయి 5:13

ఉప్పు నిల్వచేసే డబ్బాలో ఉప్పు ఉంటే ఉపయోగం ఏమిటి. మనం ఉప్పువలె స్వచ్ఛంగా ఉండి లోకంతో కుటుంబంలో కలిసి పోయి రుచిని ఇవ్వగలగాలి. ఉప్పులేకుండా వండిన బంగాళా దుంపలు ఎలా రుచిగా ఉంటాయి. కొంత ఉప్పుచేర్చితే రుచి వస్తుంది. తినేటప్పుడు అందరూ చెప్తారు "ఇవి అంటే నాకు చాలా యిష్టం" నీ కుటుంబ సభ్యులు కూడా నీ జీవితాన్ని చూడటం ద్వారా "నాకు క్రైస్తవ జీవితం అంటే చాలా యిష్టం" అని చెప్పవచ్చును.

వెలుగువలె ఉండుట మత్తయి 5:14-16

దీపము వెలిగించి మంచము క్రింద, కుంచము క్రింద పెట్టకూడదు. దాని వలన ఎవరికీ ఉపయోగం ఉండదు. వెలుగు నీ జీవిత ప్రదేశాన్ని నింపాలి.

అభ్యసన నివేదిక :

మనము ఏమి చేయాలి ? వాటిని ఏ విధంగా చేరగలము ? మన కుటుంబం మీద అవి ఎలా ప్రభావితం చూపుతాయి? కావున మనము ఉప్పు, పుల్లని పిండి, వెలుగువలె ఉండాలి. కొన్ని చేయదగిన ఉదాహరణలు చూడండి.

పరిచయం కలిగి ఉండుట : అనుభవాలు పంచుకోవడానికి ఒకరినొకరము పరిచయం కలిగి ఉండాలి. కొంతమంది క్రైస్తవ తల్లిదండ్రులు ఇలా చెప్తూ ఉంటారు. "మా అబ్బాయికి అసలు మాతో గడిపే సమయం లేదు. మాకు చాలా తక్కువగా కనబడుతున్నాడు. స్థానికసంఘంతో కలిసి ఏదో చేస్తున్నాడు. కానీ మాతో గడిపే సమయం ఉండటం లేదు. అవిశ్వాసి అయిన భర్తకూడా ఒకోసారి ఇలాగే చెప్తాడు. కానీ నీ విషయంలో నీ కుటుంబ సభ్యులు అలా చెప్పకుండా చూసుకో. నీ కుటుంబం కూడా ఉప్పువలె, వెలుగువలె, పుల్లని పిండివలె ఉండునట్లు చూసుకొనుము.

పరిశుద్ధాత్మ స్వభావాన్ని అదుపులో ఉంచుతుంది :

గొడవలు, వాదములలో నీవు చొరబడలేవు. నీ తల్లిదండ్రులు తగువులాడేటప్పుడు నీవు ఏమి చేయుదువు ? ఆ గొడవలో పాలి భాగస్తుడవు అగుదువా ? లేదు. "మృదువైన మాట కోపమును చల్లార్చును" పరిశుద్ధాత్ముడు శాంతి అను ఫలమును ఫలించునట్లు ఆ సమయంలో చేస్తాడు. (గలతీ 5:22)

ఇలాంటి బైబిలుకు సంబంధించిన సలహాలు, ఉదాహరణలు మనలను బలపరుస్తాయి.

క్రైస్తవ సూత్రాలను కలిగియుండు : యెషయా గ్రంథము చెప్పుచున్నది. దేవుడు మనలను ఉన్నతమైన పరిశుద్ధమూన మార్గములో

నడుచుటకు పిలుచుచున్నాడు. ఒక క్రైస్తవ బాలిక యొక్క తల్లి నీవు ధరించిన వస్త్రములు సరిగా లేవని చెప్పింది. అప్పుడు ఆమె తల్లిని నిరాకరించింది. అక్కడ ఉన్న శిష్యులు వారు ఉన్న ఇంటిని విడి చి వచ్చేసారు. ఎందుకంటే వారు చూడకూడని కార్యక్రమాలు వీక్షిస్తున్నారు. క్రైస్తవులు వారి జీవన నియమాలు ఉన్నతంగా ఉంచుకోవాలి. ఎందుకంటే యేసును ముందు స్థానములో ఉంచితే వారు ఏమియూ కోల్పోరు. యేసును 2వ స్థానములో ఉంచితే నీవు ఎప్పటకీ గెలువలేవు. పాపము చేయుచూ నీ కుటుంబాన్ని దేవుని కొరకు గెలువలేవు.

ఆతిథ్యము చేయ నేర్చుకొనుము :

యేసు యోహాను 1:38-39లో చెప్పిన ఉదాహరణను పరిశీలించుము. యేసు ఆంద్రెయతో మరికొంతమందితో తన యింటిలో సమయాన్ని గడిపేవారు. సువార్త పనికి ఇది చాలా ప్రాముఖ్యమైనది. ఇతరులతో పరిచయం పెంచుకొనుటకు ఇది ఒక సాధన. అయితే కుటుంబంలో ఉండే నివేదకి ఏమిటి ? ఆతిథ్యము అంటే ఏమిటి ? ఇతరుల కొరకు నీ జీవితాన్ని, సమయాన్ని ఇంటిని తెరచి ఉంచడమే. నీ జీవితంలో ప్రత్యేక అవకాశాలు కొరకు ఎదరుచూడు. నీ సమస్తము ఉపయోగించి పని చేయుట కొరకు ప్రయాసపడు. నీవు కలిగి ఉన్న దానిని ఇతరులతో పంచుకొనుము. కొంతమంది ఇతరుల వలె ఇతరులకన్నా తక్కువ ఆతిథ్యం చేసే స్వభావం తక్కువ కలిగి ఉంటారు. నా వస్త్రాలు ధరించవద్దు. నా పెన్సిలు ఎక్కడ ఉంది.నేను తినవలసినది ఎవరు తినేసారు ? అలా గొడవ ప్రారంభం అవుతుంది. అలాచేస్తే నీవు క్రైస్తవుడవు కాలేవు.

నీవు తల్లివిగాని, తండ్రివి గాని అయిన యెడల నీవు ఇతరులను ఇంటికి ఆహ్వానించడం వలన ఆతిథ్యము చేయవచ్చును. నీవు కొడుకువు గాని కూతురువుగాని అయినప్పుడు నీ తల్లిదండ్రుల అంగీకారంతో సంఘంలో ఉన్న నీ స్నేహితులను ఇంటికి ఆహ్వానించవచ్చు. ప్రతీది నీ కుటుంబ సభ్యులతో ఆలోచించి చేయుము.

చేరువగా, అనుకూలముగా ఉండుము :

ఎవరైతే శ్రమ అనుభవిస్తున్నారో, అవసరతలో ఉన్నారో అట్టివారికి సేవ చేయుటకు నీవు అందుబాటులో, అనుకూలముగా ఉండవలెను. పరిచారము చేయుటకే అవసరతలు తీర్చుటకు యేసు ఈ లోకమునకు వచ్చెను. ఆయన మనకు అదే పని అప్పగించి యున్నాడు. ప్రపంచాన్ని పరిశీలించుము ఎవరైతే శ్రమపడుతున్నారో ఎవరైతే ఇబ్బందులలో ఉన్నారో అట్టివారి సహాయం చేయడానికి ఆదరించాడానికి సేవచేయడానికి సమీపముగా ఉండాలి. మనము అవసరతలో ఉన్న ప్రజలకు సహాయముచేయడానికి ప్రభువు యొక్క దాసులమై ఉన్నాము. ఈ విధముగా మనము దేవునికి సేవచేయవలెనా ? చేయనవసరం లేదా ?మనము అనుకూలముగా చేరువుగా ఉండవలెనా? లేదా ? ప్రజలకు, కుటుంబ సభ్యులకు, మనకు మధ్యలో హద్దులు నియమించు కుందామా ? సువార్తతో నీ కుటుంబమును చేరుటకు క్రీస్తుచేసినట్లుగా లేదా క్రీస్తు జీవించునట్లుగా నీవును చేయవలెను. నీ కుటుంబము నీ ద్వారా యేసుతో జీవించడానికి అవకాశము ఇవ్వము. అయితే ఇలా చేయడం వలన వారు ఖచ్చితంగా మార్పు చెందుతారని నమ్మకము లేదు. అయితే ఇంతకంటే మనము చేయదగినది కూడా లేదు.

కొన్ని చేయదగిన పనులు :

నీ కుటుంబ సభ్యులతో నీవు చేయదగిన కొన్ని కార్యక్రమముల జాబితా వ్రాసుకొనుము.

నీ కుటుంబముతో గడిపిన, గడపవలసిన కొన్ని సమయములను వ్రాసుకొనుము..

నీ కుటుంబములో ఎవరు సహాయము అవసరమైయున్నాఉ. నీవు తిరస్కరించ వలసిన కొన్ని నీ కుటుంబపు చెడు అలవాట్లు వ్రాసుకొనుము.

నీకుటుంబముతో పంచుకొనదగిన కొన్ని విషయాల జాబితా వ్రాసుకొనుము.

దేవుని కుటుంబము : విశ్వాసులయొక్క ఐక్యత కొరకు మన ప్రభువు ప్రార్థించాడు. యోహాను క్రీస్తు నందు ఉన్నవారిని క్రీస్తు ప్రేమించినట్లుగా, ఒకనినొకడు ప్రేమించుకొనవలెనని హెచ్చరించాడు. అయితే ఒకనినొకడు క్రీస్తునందు ఏ విధంగా ప్రేమించుకోవాలో తదుపరి పాఠములలో మనము తెలుసుకుందాం.